Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

ఆదివారం, జూన్ 21, 2026 | సంపుటి - 20 | సంచిక 268 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## బండి భగీరథ్‌కు తాత్కాలిక ఉపశమనం

### వారం పాటు బెయిల్ మంజూరు చేసిన కోర్టు



హైదరాబాద్ : కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు న్యాయస్థానంలో ఉపశమనం లభించింది. ఓ యువతిపై లైంగిక దాడి కేసులో అరెస్టై చంచల్‌గూడ జైల్లో రిమాండ్‌లో ఉన్న భగీరథ్‌కు మల్కాజ్‌గిరి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత కొన్ని రోజులుగా భగీరథ్ జైలు జీవితం అనుభవిస్తున్నాడు. తాజాగా ఇంజనీరింగ్ పరీక్షల నేపథ్యంలో న్యాయవాదులు మధ్యంతర బెయిల్ కోరారు. 2లో

# పాడి రైతుకు భరోసా

## 27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు



### పాడి రైతులకు బకాయిల్లేని చెల్లింపులు
### లాభసాటిగా తెలంగాణ పాడి పరిశ్రమ
### డిప్యూటీ సీం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్ : రాష్ట్రంలో పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీనం సాగిస్తున్న రైతులను ఆదుకోవడంతో పాటు విజయా డైరీనీ ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రజాప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని పాడిపరిశ్రమను ఆదుకోవాలని, పాల ఉత్పత్తులపై ఆధారపడిన వారి జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రజాప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటను ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,అంగన్ వాడీ కేంద్రాలకు విజయ డెయిరీ నుంచి పాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎంతో పాటు పశు సంవర్ధక శాఖా మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పాల వినియోగం, సేకరణ, రైతులకు చెల్లించాల్సిన బిల్లులపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాల వినియోగం, కొత్తగా ప్రభుత్వం ప్రకటించిన మేరకు వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న 27 లక్షల మంది విద్యార్థులకు పాలను అందించే అంశంపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం పాల ఉత్పత్తికి సంబంధించి ఖచ్చితమైన లెక్కలు తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు.

తరువాయి 2లో



## సర్ ప్రక్రియతలో అప్రమత్తం కావాలి

### ఓట్లు తొలగిపోకుండా జాగ్రత్త పడాలి
### కార్యకర్తలకు మంత్రి తుమ్మల హితవు

ఖమ్మం : సర్‌పై అప్రమత్తంగా లేకపోతే అనేక రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సర్‌లో ఓట్ల తొలగింపు సమయంలో సక్రమంగా గుర్తించాలని అన్నారు. శని వారం ముఖ్య కార్య కర్తలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఖమ్మం నియోజకవర్గంలో 3,02,800 ఓట్లు ఉంటే అందులో సగం ఓట్లు కూడా మ్యాపింగ్ కాలేదన్నారు. లక్షన్నరకు పైగా ఓట్లు పోయే పరిస్థితి కనపడుతోందన్నారు. ఇప్పటికైనా అప్రమత్తం కావాలని.. ప్రతి ఒక్క ఓటుని కాపాడుకోవాలన్నారు. ఓట్లను కాపాడుకోలేకపోతే భవిష్యత్తు రాజకీయం లేదని వ్యాఖ్యానించారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు శాతం ఓట్ల తేడాతోనే

తరువాయి 2లో



## వీబీజీ రామ్‌జీ చట్టాన్ని సవరించాల్సిందే

### ప్రస్తుత విధానంతో పంచాయితీల బలహీనం
### కేంద్రానికి లేఖ రశామన్న మంత్రి సీతక్క

హైదరాబాద్ : వీబీజీ రామ్‌జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నిరసన లేఖ రాశామని మంత్రి సీతక్కపేర్కొన్నారు. నూతన చట్టాన్ని ఉపసంహరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. నూతన చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మూడు వేర్వేరు లేఖలు కేంద్రానికి పంపించామని వెల్లడించారు.

తరువాయి 2లో

## పీఎం కిసాన్ డబ్బులు విడుదల



### రూ. 2,000 చొప్పన 18,880 కోట్లు జమ
### హుగ్లీ జిల్లాలో విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

కోల్‌కతా : పీఎం కిసాన్ డబ్బులు విడుదలయ్యాయి. ప్రధాని మోదీ 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ విడత ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా అర్హులైన రైతు కుటుంబాల ఖాతాల్లోకి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 18,880 కోట్లు నేరుగా జమయ్యాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు 2లో

## ఓట్ల ప్రక్షాళన చేపట్టడమే సర్ ప్రధాన ఉద్దేశ్యం

### ఓట్లు తొలగిస్తారన్న అపోహ సరికాదు
### చనిపోయిన, అడ్రస్ మారిన వారి ఓట్లు మాత్రమే తొలగింపు
### ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి సర్ పక్రియ ప్రారంభం అవుతుందని ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 15 నుంచి జూన్24 వరకు సన్నాహక పక్రియ జరుగుతుందని.. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫాం అందజేసే పక్రియ కొనసాగుతుందని చెప్పారు. మిస్ అయిన వారికి ఫాం 6తో మరోమారు ఎన్యూమరేట్ ఫాం అందజేసే అవకాశం ఉందన్నారు. జులై 31న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల చేస్తామని, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. 2లో

## ఒడిషాలో 47వేల కోట్లతో అభివృద్ధి పనులు

### రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మోడీ ప్రకటన
### రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలసి ప్రారంభించిన ప్రధాని
### ముర్ము స్వగ్రామం పహాడ్‌పూర్‌ను సందర్శించిన మోడీ
### అభివృద్ది చేసి సోలార్ విలేజ్‌గా మారుస్తామని ప్రకటన



భువనేశ్వర్ : ఒడిషా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం సందర్భంగా ఆమె స్వగ్రామమైన పహాడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్ విలేజ్'గా మారుస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి అందుతుంది.

తరువాయి 2లో

## ఏటా రూ.20వేలు ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాం

### రైతులు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుంది

- 48 గంటల్లో ధాన్యం కొనుగోలు మొత్తాన్ని జమచేస్తున్నాం
- రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలి
- ఆంధ్రాను మించి తెలంగాణ ధాన్యం పండిస్తోంది
- వైకాపా హయాంలో రైతులు నానా కష్టాలు పడ్డారు
- లింగగుట్లో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల
- రైతులకు అండగా ఉంటామని ప్రకటించిన చంద్రబాబు



పల్నాడు : రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి.. దాన్ని నిలబెట్టుకున్నా మని సీఎం చంద్రబాబు అన్నారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో 'పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ' నిధులను విడుదల చేసిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. నిధుల విడుదలకు సంబంధించి రైతులు తమ ఫోన్ ద్వారా వచ్చాయో లేదో చూసి చెప్పాలన్నారు. అక్కడే రైతులు సెలఅ ఫోన్లు ఊపుతూ వచ్చాయని సైగలు చేశారు. టెక్నాలజీ పెరగడంతో క్షణాల్లో వ్యవహారం తెలిసిపోతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టినందుకు తాము నమ్మకంగా పనిచేస్తున్నామని అన్నారు. 2లో

## ఖాళీ ఖజానా అప్పగించిన జగన్

### చంద్రబాబు దక్షతతో గాడిలో పడుతున్న రాష్ట్రం
### రైతులు సేంద్రియ పంటలవైపు మొగ్గాలి: అచ్చన్నాయుడు

పల్నాడు : కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చేసరికి ఖజానా ఖాళీగా ఉందని, భయంభయంగానే పాలన మొదలుపెట్టామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. తరువాయి 2లో



## దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్



### యోగాకు గుర్తింపు తెచ్చిన ఆధ్యాత్మిక వేత్త బాబా రాందేవ్
### ఉండవల్ల గుహల వద్ద అంతర్జాతీయ యోగా నిర్వహణ
### బాబాతో కలసి ఆసనాలు వేసిన చంద్రబాబు
### చంద్రబాబు విజినరీ నేత అన్న బాబా రాందేవ్

అమరావతి : దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజధాని అమరావతిలోని ఉండవల్లి గుహల వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రాందేవ్ బాబా శిక్షణలో జరుగుతున్న యోగా సాధనను తిలకించారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగా పక్రియలను రాందేవ్ బాబా సీఎంకు వివరించారు. బాబారామ్‌దేవ్‌తో కలిసి సీఎం యోగా సాధన చేశారు. రామ్‌దేవ్ శిక్షణలో జరుగుతున్న యోగా సాధనను తిలకించారు.

తరువాయి 2లో

# బండి భగీరథ్‌కు తాత్కాలిక ఉపశమనం

వాదనల విన్న కోర్టు నెల 26 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఇదిలా ఉండగా.. గత నెలలో భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అతడిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. కొన్ని రోజులుగా అజ్ఞాతంలో ఉన్న భగీరథ్ మే 17న ఎట్టకేలకు పోలీసులకు లొంగిపోయాడు. ఇక, నిందితుడిని పేట్‌బషీరాబాద్ పోలీసులు గతంలో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. మేడ్చల్ మేజిస్ట్రేట్ అతడికి 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు. అంతకుముందు రెండు గంటలకుపైగా సిట్ అధికారులు అతడిని విచారించారు. అప్పటి నుంచి నెల రోజులకు పైగా జైలు జీవితం గడిపిన భగీరథ్ తాజాగా బెయిల్‌పై బయటకు రానున్నాడు.

# సర్ ప్రక్రియతలో అప్రమత్తం కావాలి

గెలవడం జరిగిందని మంత్రి తెలిపారు. సర్ కార్యక్రమంలో 55 శాతానికి పైగా ఓట్లు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. అప్రమత్తంగా లేకపోతే తీవ్రంగా నష్టపోతామని అన్నారు. మమతా బెనర్జీ, స్టాలిన్ ఓడిపోవడానికి కారణాలు, పరిస్థితిలు గుర్తు చేసుకోవాలని నాయకులకు సూచించారు. రాజకీయాల్లో ఉండాలనుకునే వారికి జీవన్మరణ సమస్య తప్పదన్నారు. బీజేపీ కావాలని ఓట్లను తొలగిస్తోందని, మరో పార్టీ మరోలా చేస్తోందని రకరకాల ప్రచారాలు వస్తున్నాయన్నారు. ఈ క్లిష్ట పరిస్థితులలో అప్రమత్తంగా లేకపోతే నష్టపోతామని తెలిపారు. అధికారులకు సహకరించాలని, వారితో కలిసి సమన్వయం చేసుకొని ఓట్లను కాపాడుకోవాలని నేతలకు మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు.

# పీఎం కిసాన్ డబ్బులు విడుదల

కేంద్రం అమలు చేస్తున్న పీఎం- కిసాన్నిధులు విడుదలయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేశారు. 23వ విడత కింద ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరింది. కేంద్రప్రభుత్వం 2019లో పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తంగా రూ.6వేలను రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. పీఎం కిసాన్ నిధులు పొందే వారి జాబితాలో మీ పేరుందో లేదో తెలుసుకోవచ్చు. ఇందుకోసం పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లిఅందులో 'ఫార్మర్ కార్నర్' సెక్షన్‌లోకి వెళ్లాలి. అందులో లబ్దిదారుల లిస్ట్‌పై క్లిక్ చేస్తే రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం ఎంచుకుంటే లబ్దిదారుల జాబితా కనిపిస్తుంది. అందులో మీ పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చు. ఇ-కేవైసీ చేయని వారికి నిధులు జమ కావు. కాబట్టి అదే పోర్టల్‌లో ఇ-కేవైసీ ఆప్షన్ ఎంచుకుని ఆధార్ నంబర్, ఓటీపీ ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చు.

## ఖాళీ ఖజానా అప్పగించిన జగన్

అయినా ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.చంద్రబాబు నాయుడు దక్షతతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని అన్నారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ఇన అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పల్నాడు జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. వైకాపా పాలనలో వ్యవసాయ, నీటిపారుదల శాఖలకు తాళాలు వేశారని ఆరోపించారు. రాష్ట్ర రైతులకు మేలు చేసేలా అనేక కార్యక్రమాలు చేపట్టాం. రెండేళ్లుగా భూసార పరీక్షలు చేస్తున్నాం. డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పంటలు సాగు చేయాలి. సేద్యంలో ఆధునిక పరిజ్ఞానం వినియోగించుకోవాలి. వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పిన సూచనలు పాటించాలి. సేంద్రియ సాగు ఉత్పత్తులనే అనేక దేశాలు కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలని సూచించారు. పంటలను అంతర్జాతీయ మార్కెట్లో అమ్మాలంటే సేంద్రియ వ్యవసాయం చేయాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలన్నారు.

# ఖతార్ పాలకుల ఔదార్యం

### ట్రంప్‌కు 747 జంబో జెట్ గిఫ్ట్

### ఆవిష్కరించిన అమెరికా అధ్యక్షుడు

వాషింగ్టన్,జూన్20 : ఖతార్ పాలకులు తనకు గిఫ్ట్‌గా ఇచ్చిన 747 జంబో జెట్ విమానాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆవిష్కరించారు. ఇకనుంచి ట్రంప్ కొంతకాలం పాటు ఇందులోనే ప్రయాణాలు చేయనున్నారు. ఈ విమానాన్ని ఆయన 'ఎగిరే వైట్‌హౌస్'గా అభివర్ణించారు. జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో శుక్రవారం ఈ విమానం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇది ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన విమానం అని ట్రంప్ పేర్కొన్నారు. ఇందులోని ఇంటీరియర్ డిజైన్, ఇంజిన్ల నాణ్యత అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇది ఎయిర్‌ఫోర్స్ వన్ కంటే వేగంగా.. ఎక్కువ దూరం ప్రయాణిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఖతార్ పాలకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జులై 4న జరగనున్న అమెరికా 250వ స్వాతంత్య వేడుకల్లో నిర్వహించే విమానాల ప్రదర్శనల్లో ఈ విమానం కూడా పాల్గొనే అవకాశం ఉందని ట్రంప్ వెల్లడించారు. కాగా.. విమానం లోపల లెదర్ సీట్లు, గోల్డ్ షేడ్స్‌తో కూడిన లేత గోధుమ రంగు గోడలు ఉన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటివరకు 747- 200బి ఎయిర్‌ఫోర్స్ వన్ హోదాలో అమెరికా అధ్యక్షుడికి అధికారిక విమానంగా ఇది వ్యవహరించింది. జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ నుంచి ట్రంప్ వరకు ప్రతి అధ్యక్షుడికి ఈ పాత విమానమే సేవలందించింది. అధునాతన విమానం కాకపోయినా సౌకర్యవంతంగా ఉండేదని అమెరికా ప్రొటోకాల్ చీఫ్ మోనికా క్రౌలీ తెలిపారు. ప్రస్తుతం దీని ప్రస్థానం ముగిసింది. యూఎస్ వైమానిక దళం ఆర్డర్ చేసిన రెండు కొత్త బోయింగ్-747 విమానాలు అందేవరకు.. ఖతార్ నుంచి గిఫ్ట్‌గా వచ్చిన ఈ విమానాన్నే ట్రంప్ ప్రయాణాలకు వినియోగించనున్నారు.

## ఐఐటీ బాంబే క్యాంపస్‌లోకి చిరుత

### కుక్కను చంపి తీసుకెళ్లినట్లు సిసి కెమెరాల్లో రికార్డు

ముంబై,జూన్20 : ఐఐటీ బాంబే క్యాంపస్‌లోకి ఓ చిరుత ప్రవేశించింది. స్టాఫ్ హాస్టల్ ఏరియాలో ఓ కుక్కను చంపేసింది. పోవాయ్‌లో ఉన్న వర్సిటీ సీసీ కెమెరాలకు ఆ ఘటన చిక్కింది. ఈ ఘటన 19వ తేదీ తెల్లవారుజామున రెండు గంటలకు జరిగింది. క్యాంపస్‌లోకి చిరుత ప్రవేశించడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యాంపస్‌లోని రెసిడెన్షియల్ ఏరియాలో చిరుత సంచరిస్తున్నట్లు ఇప్పటికే ఫిర్యాదు ఉన్నది. హాస్టల్ మెట్ల వద్ద ఉన్న ఓ కుక్కను చిరుత తన నోటితో పట్టి చంపేసింది. చాలా నెమ్మదిగా వాకింగ్ చేసుకుంటూ వచ్చిన ఆ చిరుత సడెన్‌గా కుక్కపై దాడి చేసింది. చనిపోయిన కుక్క బాడీతోనే ఆ చిరుత అదృశ్యమైంది. క్యాంపస్ విద్యార్థులు, సిబ్బంది, స్థానికులు ఆ వీడియో చూసి భయాందోళనలకు గురవుతున్నారు. రాత్రి పూట సంచారం ఇబ్బందిగా మారినట్లు ఫిర్యాదు చేశారు. పోవాయ్ సమీపంలో అటవీ ప్రదేశం ఉన్న కారణంగా.. అక్కడ పలు సందర్భాల్లో చిరుతలు కనిపించాయి.

# పాడి రైతుకు భరోసా

ఇరాష్ట్రవ్యాప్తంగా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పాలిచ్చే పశువుల అసలు సంఖ్యను గుర్తించాలని ఆదేశించారు. పాలిచ్చే పశువుల ద్వారా వస్తున్న వాస్తవ ఉత్పత్తిని లెక్కగట్టి సమగ్ర నివేదికను తదుపరి సమావేశంలో ఇవ్వాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు.ల్గ÷తుల నుంచి సేకరించే పాల ధరపై స్పష్టమైన విధానం ఉండాలన్నారు. రైతులకు బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే పాలకు సంబంధించిన బిల్లులను సంక్షేమ శాఖలు నేరుగా ఆయా విభాగాలకే బదిలీ చేయాలని చెప్పారు. దీనివల్ల రైతులకు ఎలాంటి బకాయిలు ఉండవని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పాడి పరిశ్రమ మీదే ఆధారపడతారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో పాడి రైతులకు సమయానికి డబ్బులు చెల్లిస్తే.. వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుంది.. డైరీకి నమ్మకంతో పాలు పోస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు, పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు ఆధునిక పద్దతులను అనుసరించాలని ఆయన సూచించారు. రైతులకు వ్యవసాయం పైనే కాకుండా, పాడి పరిశ్రమ ద్వారా అదనపు జీవనోపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.

## ఒడిషాలో 47వేల కోట్లతో అభివృద్ధి పనులు

ఒడిశాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయానికి ఉన్న గుర్తింపు తరహాలోనే, పహాడ్‌పూర్ గ్రామం కూడా ప్రపంచపటంలో పునరుత్పాదక ఇంధన కేంద్రంగా సరికొత్త గుర్తింపును పొందుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఒడిశాలోని సహజ వనరులను ఆర్థిక అవకాశాలుగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోందని, అంతర్జాతీయ, దేశీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో 'ఉత్కర్ష్ ఒడిశా' ప్రచారం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా వారిని సాధికారత వైపు నడిపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. గిరిజన పిల్లలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని 'సంతాలీ జాహిరా', 'హో జాహిరా' అనే పవిత్ర వనాలలో సంప్రదాయ పూజలు, ఆచారాలు నిర్వహించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ప్రస్తుతం ఒడిశాలో పండుగ వాతావరణం నెలకొందని, గత వారమే 'గాన్ పర్వా' పండుగను ఘనంగా జరుపుకున్నారని, అలాగే జగన్నాథ రథయాత్ర, బరిపడ రథయాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల మధ్య 'ప్రజాస్వామ్యం, అభివృద్ధి' అనే పండుగ కూడా ఇక్కడ నడుస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## వీబీజీ రామ్‌జీ చట్టాన్ని సవరించాల్సిందే

శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌ను యథాతథంగా కొనసాగించి గ్రామీణ పేదల ఉపాధి హక్కును కేంద్రం కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల అధికారాలను బలహీనపరిచే నిబంధనలని వెంటనే సవరించాలని విజ్ఞప్తి చేశారు. వీబీజీ రామ్‌జీ నిధుల కేటాయింపు విధానం పేదలు, దళితులు, గిరిజనులకు అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు ఉపయోగపడే జీవనోపాధి పనులను కొనసాగించాలని మంత్రి సీతక్క సూచించారు. వరదలతో దెబ్బతిన్న భూముల పునరుద్ధరణ, న్యూట్రి గార్డెన్లు, వెదురు తోటలకు అనుమతి ఇవ్వాలని కోరారు. 60 రోజుల తప్పనిసరి ఉపాధి విరామం గ్రామీణ పేదల ఆదాయాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలు, నీటి ఎద్దడి ప్రాంతాలకు 60 రోజుల నిషేధం నుంచి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ పనులకు ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మొక్కల పెంపకం, అటవీకరణ కార్యక్రమాలకు ఉపాధి విరామం వర్తింపజేయొద్దని అన్నారు. దళితులు, గిరిజనులు, భూమిలేని కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చట్టంలో మార్పులు చేయాలని మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రాన్ని ఒకే యూనిట్‌గా చూడకుండా గ్రామస్థాయి ఉపాధి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ఆదిలాబాద్, ములుగు, కుమురంభీం, ఆసిఫాబాద్ వంటి వెనుకబడ్డ ప్రాంతాల అవసరాలు విస్మరించొద్దని అన్నారు. గ్రామ పంచాయతీల్లో నమోదైన వాస్తవ పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలని సూచించారు. నిధుల పంపిణీ విషయంలో కేంద్రం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పుకొచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వీబీజీ రామ్‌జీ పరిధిలో అనుమతించాలని కోరారు. గృహ నిర్మాణ లబ్దిదారులకు గతంలోలాగే 90 రోజుల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత భూ అభివృద్ధి పనులను తొలగిస్తే చిన్న రైతులకు నష్టమని చెప్పారు.

## దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. యోగాకు.. రాందేవ్ బాబా మంచి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. యోగా సాధనతో ఆయన అద్భుతాలు సృష్టిస్తున్నారని కొనియాడారు. ఆయన శిక్షణలో యువత యోగాసనాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం సమాజంలో యువత చాలా ఒత్తిడితో ఉందన్న సీఎం.. ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత చాలా అవసరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 190 దేశాలు యోగాను అనుసరిస్తున్నాయని వివరించారు. బాబారామ్‌దేవ్ ఏదైనా చేయగలరన్నారు. యోగాకు.. రామ్‌దేవ్ మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. యోగా మన సంప్రదాయం, విజ్ఞానం, వారసత్వ సంపద అని చెప్పుకొచ్చారు. ప్రస్తుత సమాజంలో యువత చాలా ఒత్తిడితో ఉందని సీఎం అన్నారు. ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత చాలా అవసరమని తెలిపారు. దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఏపీ మారనుందని పేర్కొన్నారు. ఉండవల్లి కొండల వద్ద యోగా.. చాలా అందమైన ఆలోచన అని అన్నారు. అమరావతి కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ నేషన్స్‌ను ఒప్పించి ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 20 లక్షల ఎకరాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 31శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. రాందేవ్‌బాబా మాట్లాడుతూ.. అభివృద్ధి, విజన్ కలిగిన సీఎం.. చంద్రబాబు అని కితాబిచ్చారు. ప్రధాని వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సీఎం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలోనే విజన్ ఉన్న నాయకుడని అన్నారు. గత 30 సంవత్సరాలుగా చంద్రబాబు ఏం అడుగుతారో.. తాము అది చేస్తున్నామని తెలిపారు. యోగా మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమని రామ్‌దేవ్ బాబా తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు అందర్నీ సమానంగా చూస్తారని.. అందుకే ప్రజలు ఆయన్ను దేవుడిలా భావిస్తారన్నారు. అమరావతి దేవతల రాజధాని అని.. ఇక్కడ 40 శాతం పచ్చదనం, 60 శాతం నిర్మాణాలు ఉంటాయన్నారు. ఇది దేవ భూమి అని వెల్లడించారు. స్విట్జర్లాంట్ కోసం వెళ్లాల్సిన అవసరం లేదని... ఆంధ్రప్రదేశ్ వస్తే చాలని చెప్పారు. ఇక్కడి మామిడికాయలు, అరటిపండ్లు చాలా బాగుంటాయని.. ఎందుకంటే వాటిని సహజ సిద్ధంగా పండిస్తారని తెలిపారు. ఈసారి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' పేరుతో నిర్వహిస్తున్నామని రామ్‌దేవ్ బాబా పేర్కొన్నారు.

## ఓట్ల ప్రక్షాళన చేపట్టడమే సర్ ప్రధాన ఉద్దేశ్యం

అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు సీఈవో వెల్లడించారు. ఓటరు జాబితాలో ప్రస్తుతం ఎక్కడ ఓటు ఉందో అదే అడ్రస్‌కు ఎన్యూమరేషన్ ఫాం వస్తుందని సీఈవో తెలిపారు. ఆ అడ్రస్‌లో ఓటరు లేకపోతే అతని ఓటు అక్కడ తొలగించబడుతుందన్నారు. ప్రస్తుతం ఉంటున్న అడ్రస్‌తో మళ్లీ ఓటరు ఫాం8తో ఓటును ఎన్‌రోల్‌మెంట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. సర్ ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమని.. ఓటర్లను తొలగించడం కాదని స్పష్టం చేశారు. 24 ఏళ్లుగా ఇక్కడ ఓటర్ జాబితా ప్రక్షాళన జరగలేదన్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది మృతి చెంది ఉంటారని.. కొందరు వలస వెళ్లి ఉంటారని తెలిపారు. వాటన్నింటినీ సరి చేయడమే సర్ ఉద్దేశమని చెప్పారు. ఇందులో రాజకీయ ప్రేరేపితం ఏమీ ఉందన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పౌరునికి ఎన్యూమరేషన్ ఫాం ఇస్తారని తెలిపారు. కులం, మతంతో సంబంధం లేకుండా అందరికీ ఫాం ఇస్తారన్నారు. ఎన్యూమరేషన్‌లో ముస్లిం, హిందూ అనే వ్యత్యాసం ఉండదని చెప్పారు. ఒక వర్గం ఓట్లు తొలగిస్తారనే ఆందోళన అవసరం లేదని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.

# నరహరి లాకర్లలో భారీగా డబ్బులు

### కోటిన్నర నగదు స్వాధీనం

### రెండున్నర కిలోల బంగారు ఆభరణాలు

హైదరాబాద్,జూన్20 : ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి లాకర్లలో భారీగా నగదు, బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. దాదాపు కోటిన్నర నగదుతో పాటు, రెండున్నర కిలోల బంగారు అభరణాలను లాకర్లలో అధికారులు గుర్తించారు. నరహరిపై అవినీతి, అక్రమాస్తుల ఆరోపణలు నేపథ్యంలో ఆయనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ దర్యాప్తును ఏసీబీ అధికారులు ముమ్మరం చేశారు. ఈక్రమంలో నరహరికి సంబంధించిన బ్యాంకు లాకర్లను బద్దలు కొట్టి కీలక ఆధారాలను సేకరించారు. నరహరి కుటుంబ సభ్యులు లాకర్ తాళాలను అందించేందుకు నిరాకరించడంతో న్యాయస్థానం అనుమతి తీసుకుని ఏసీబీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోర్టు జారీ చేసిన సెర్చ్ వారెంట్ ఆధారంగా బ్యాంకు అధికారుల సమక్షంలో లాకర్లను బద్దలు కొట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ పక్రియ మొత్తం నిబంధనల ప్రకారం జరిగింది. ఈ సోదాల సమయంలో లాకర్లలో భారీ మొత్తంలో నగదు, బంగారం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. లాకర్‌లో రూ.1.50 కోట్ల నగదుతో పాటు సుమారు రెండున్నర కిలోల బంగారం లభించింది. స్వాధీనం చేసుకున్న బంగారం విలువను అధికారులు అంచనా వేస్తున్నారు. లాకర్లలో దొరికిన నగదు, బంగారానికి సంబంధించిన పత్రాలను కూడా ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. అవసరమైతే ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు రికార్డులు, పన్ను వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. భారీ మొత్తంలో నగదు, బంగారం బయటపడటంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఏసీబీ అధికారులు సేకరించిన ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

## కవిత బొగ్గుబాయి బాటలో ఉద్రిక్తత

### భూపాల్‌పల్లిలో అడ్డుకున్న పోలీసులు

జయశంకర్ భూపాలపల్లి,జూన్2 : టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత చేపట్టిన బొగ్గుబాయి బాట ఉద్రిక్తతలకు దారితీసింది. సింగరేణి కేటీకే-5 ఇంక్లైన్ గని వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సింగరేణి బాయిబాట కార్యక్రమంలో భాగంగా 'తెలంగాణ రక్షణ సేన' అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేటీకే-5 ఇంక్లైన్ గనికి చేరుకున్నారు. అయితే గని లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన కవితను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. కవితకు మద్దతుగా వచ్చిన నాయకులు మెయిన్ గేట్ ఎక్కేందుకు ప్రయత్నించడంతో అక్కడ ఉద్రిక్తత మరింత పెరిగింది. నిరసన మధ్య గేట్‌ను తొలగించడంతో కల్వకుంట్ల కవిత అనుచరులతో కలిసి గని ప్రాంగణంలోకి ప్రవేశించారు. ఈ ఘటనతో గని పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ఏటా రూ.20వేలు ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాం

వైకాపా హయాంలో అన్నదాతలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజలను కష్టాల్లోకి నెట్టడం తప్ప గొడ్డలి పార్టీకి మరేమీ తెలియదని విమర్శించారు. ఇవాళ యోగా, స్వచ్ఛాంధ్ర, అన్నదాత సుఖీభవ.. ఇలా మూడు మంచి కార్యక్రమాల్లో పాల్గొన్నాను. నా జీవితంలో ఇవాళ్టికి మించిన ఆనందం మరొకటి లేదన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించింది. విధ్వంసం నుంచి వికాసంవైపు తీసుకెళ్తామని మేం హామీ ఇచ్చాం. సంపద సృష్టించి.. రైతుల కష్టాలు తీరుస్తామని చెప్పాం. అన్నదాతలకు ప్రతి విషయంలో అండగా ఉన్నాం. బటన్ నొక్కగానే 99.8 శాతం మంది రైతులకు నిధులు జమయ్యాయి. గతంలో ధాన్యం కొని ఆరు నెలలైనా డబ్బులు వచ్చేవి కావు. మా ప్రభుత్వం 48 గంటల్లోనే డబ్బులు ఇస్తోందన్నారు. ఒకప్పుడు ఆంధ్ర అంటే వరి.. తెలంగాణ అంటే మెట్ట పొలాలు. ఇప్పుడు ఆంధ్రాను డామినేట్ చేసి తెలంగాణ వరిని పండిస్తోంది. మనం ప్రకృతి సేద్యం వైపు మళ్లాలి. ఎక్కువ రసాయనాలు వినియోగిస్తే.. ఇతర దేశాలు మన ఉత్పత్తులను దిగుమతి చేసుకోవు. రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. సంజీవని ప్రాజెక్టు ద్వారా అందరి ఆరోగ్యాన్ని కాపాడుతాం అని చంద్రబాబు అన్నారు. 'పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ' కింద తొలి విడతగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున రూ.3,125 కోట్లు జమయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లో ప్రధాని మోదీ పాల్గొన్న పీఎం- కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులతో కలిసి ముఖ్యమంత్రి వర్చువల్‌గా వీక్షించారు. లింగంగుంట్లలో ప్రజావేదిక సభ వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రాసెసింగ్ ఎ÷-లాంట్లు, వర్మీకంపోస్ట్ తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ నూనెగింజలు, ఆయిల్‌పామ్ మిషన్ ప్రదర్శనలను తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చన్నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రియుడి మోజులో రెండేళ్ల కొడుకు హత్య

### ఫిట్స్‌తో చనిపోయాడని భర్తను నమ్మించిన భార్య

### అనుమానంతో పోలీసులకు ఫిర్యాదుతో బయటపడ్డ బండారం

సిద్దిపేట,జూన్20 : సిద్దిపేట జిల్లాలో దారుణం జరిగింది. ప్రియుడితో ఏకాంతంగా గడిపేందుకు అడ్డొస్తున్నాడని రెండేళ్ల కొడుకునే ఓ కన్నతల్లి హత్యచేసింది. ఫిట్స్ వచ్చి చనిపోయాడని అందర్నీ నమ్మించింది. కానీ తండ్రికి అనుమానం రావడంతో 20 రోజుల తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన స్వామి క్యాబ్ డ్రైవర్. భార్య జ్యోతి, రెండేళ్ల కుమారుడు హరికృష్ణతో కలిసి కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో జ్యోతి నవీన్ అనే వ్యక్తితో అక్రర సంబంధం పెట్టుకుంది. భర్త లేని సమయంలో ప్రియుడిని ఇంటికి పిలుచుకునేది. ఇలా వాళ్లిద్దరూ ఏకాంతంగా ఉన్న సమయంలో బాబు తరచూ ఏడుస్తుండటంతో నవీన్ చిరాకు పడ్డాడు. ఈ క్రమంలోనే నీ కొడుకు నాకు నచ్చలేదు.. వాడిని చంపేద్దామని జ్యోతితో చెప్పాడు. అందుకు జ్యోతి కూడా ఓకే చెప్పింది. దీంతో ఇద్దరూ కలిసి ఏడుస్తున్న బాబును.. క్రూరంగా నేలకేసి కొట్టి చంపారు. బాబు చనిపోయిన తర్వాత నాటకమాడిన జ్యోతి.. భర్త స్వామి ఇంటికి రాగానే అకస్మా?త్తుగా ఫిట్స్ వచ్చి బాబు చనిపోయాడని ఏడ్చింది. భార్య మాటలు నమ్మిన స్వామి.. నిజమేనని భావించి.. అదే రోజు రాత్రి మృతదేహాన్ని స్వగ్రామమైన తీగుల్ తీసుకెళ్లి ఖననం చేశాడు. కానీ కొద్దిరోజుల తర్వాత భార్య ప్రవర్తనలో తేడా రావడంతో స్వామికి అనుమానం మొదలైంది. పైగా ఇంట్లో రక్తపు మరకలు కనబడటంతో అది కాస్త బలపడింది. దీంతో తన కొడుకు మృతిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారించగా.. జ్యోతి నేరం అంగీకరించింది. ఈ ఘటనలో జ్యోతిని పోలీసులు అరెస్టు చేయగా.. నవీన్ పరారీలో ఉన్నాడు.

## మహారాష్ట్ర యశ్వాడి గ్రామంలో ఘోర ప్రమాదం

### హనుమాన్ ఆలయం పైకప్పు కూలి నలుగురు మృతి

ముంబై,జూన్ 20 : మహారాష్ట్రలోని పర్భానీ జిల్లా యశ్వాడి గ్రామంలో శనివారం ఘోర ప్రమాదం సంభవించింది. ఇక్కడి ప్రసిద్ధ హనుమాన్ ఆలయంలో నిర్మాణంలో ఉన్న మండపం పైకప్పు భాగం ఒక్కసారిగా కూలింది. ఈ ప్రమాదంలో నలుగురు భక్తులు చనిపోగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మరికొందరు శిథిలాల కింద చిక్కుకున్నారు. నుమాన్ దేవాలయాల్లో శనివారం నాడు భక్తుల రద్దీ సాధారణంగానే ఎక్కువగా ఉంటుంది. యశ్వాడి గ్రామంలోని ఈ ఆలయానికి కూడా ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులంతా దర్శనం కోసం వేచి ఉన్న సమయంలో, గత కొన్ని రోజులుగా నిర్మాణంలో ఉన్న మండపం పైకప్పు, దానికి ఆసరాగా ఉన్న ఒక పిల్లర్, గోవా కర్రలు ఒక్కసారిగా కుప్పకూలి కింద ఉన్న భక్తులపై పడ్డాయి. ఈ హఠాత్పరిణామంతో ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా తీవ్ర కలకలం, భయాందోళనలు రేగాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో దాదాపు 20 మంది భక్తులకు తీవ్ర గాయాలయినట్టు సమాచారం. వెంటనే స్పందించిన స్థానికులు, ఆలయ సిబ్బంది గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి.

# స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్,జూన్20 : శనివారం బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 220 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 200 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 170 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,46,080 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,33,900 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,09, 560 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినోత్సవం

## ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు, పవన్ శుభాకాంక్షలు

అమరావతి,జూన్20 : శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రపతికి రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బర్త్ డే విషెస్ తెలియజేశారు. దేశానికి ద్రౌపది ముర్ము అందిస్తున్న సేవల్లో విజయం సాధించాలని సీఎం ఆకాంక్షించగా, నాయకులు కావాలనుకునే ప్రతి ఒక్కరికీ రాష్ట్రపతి ముర్ము నిజమైన స్ఫూర్తిదాయకమని పవన్ అన్నారు. 'భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు. ఆమె జీవితం, ప్రజాసేవ దేశవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ద్రౌపది ముర్ము మంచి ఆరోగ్యంతో ఉండాలని, దేశానికి ఆమె అందిస్తున్న గొప్ప సేవల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అంటూ చంద్రబాబు పోస్ట్ చేశారు. 'రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. నగర్ పంచాయతీ కౌన్సిలర్‌గా సేవలందించడం నుంచి భారతదేశ ప్రథమ పౌరురాలిగా ఎదిగే వరకూ.. ఆమె సాగించిన అద్భుత ప్రయాణం, ప్రజాసేవకులు, నాయకులు కావాలనుకునే ప్రతి ఒక్కరికీ నిజమైన స్ఫూర్తిదాయకం. ఇది అట్టడుగు స్థాయి ప్రజాస్వామ్య బలానికి, అంకితభావంతో కూడిన ప్రజాసేవ శక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. దేశ సేవలో ఆమెకు మంచి ఆరోగ్యం, దృఢత్వం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని జగన్నాథ స్వామిని ప్రార్థిస్తున్నాను' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# సాయికృష్ణ అదృశ్యం కేసులో దర్యాప్తు ముమ్మరం

## స్వర్గపురి శ్మశాన వాటికలో డెడ్‌బాడీల దహనంపై ఆరా

విజయవాడ,జూన్20 : విజయవాడలో సాయికృష్ణ అదృశ్యం కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. సాయికృష్ణ డెడ్‌బాడీని స్వర్గపురి శ్మశానవాటికలో దహనం చేశారని ఆరోపణలు వస్తుండటంతో అక్కడ ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. మే 24, 25 తేదీల్లో స్వర్గపురి శ్మశానంలో జరిగిన గుర్తుతెలియని మృతదేహాల దహనంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మే 23వ తేదీ రాత్రి 8 గంటలకు రెండు గుర్తుతెలియని మృతదేహాలను స్వర్గపురికి తీసుకువచ్చినట్లు సిబ్బంది చెబుతున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత స్వర్గపురిలోకి మృతదేహాలకు ప్రవేశం ఉండదు. దీంతో స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఫోన్‌లో చెప్పటంతో రెండు మృతదేహాలను సిబ్బంది స్వర్గపురి మార్చురీలో ఉంచారు. రెండు మృతదేహాలను మే 24న ఖననం చేసినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ రెండు మృతదేహాలు 40 ఏళ్లు పై బడిన వారివిగా రికార్డుల్లో నమోదు అయ్యింది. 23 ఏళ్ల యువకుడిని దహనం చేసినట్లుగా ఎలాంటి రికార్డు నమోదు కాలేదు. స్వర్గపురిలో ఎలక్ట్రిక్ దహనాలు చేసే బాషాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం బాషాను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. బాషా ఫోన్‌ను సీఐ పవన్ కిషోర్ స్వాధీనం చేసుకున్నారు.

## ఘనంగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు

నల్గొండ జిల్లా ప్రతినిధి । ది క్రైమ్ న్యూస్ । జూన్ 20 మాజీ సీఎల్పీ నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అనుముల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు, పుస్తకాలు పంపిణీ చేసి విద్యార్థులతో కలిసి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జానారెడ్డి గారు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని, ఆయన ఆదర్శాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల ఏసు రాజు, మాజార్ మైనుద్దీన్, చెరువుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దీపావత్ ప్రసాద్ నాయక్, ఎడవెల్లి మేరి రంజిత్, కుకడాల ఆంజనేయులు, నామని సుధాకర్, పోలి మధుసూదన్ తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది



# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించిన హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



నల్గొండ జిల్లా ప్రతినిధి । ది క్రైమ్ న్యూస్ । జూన్ 20 స్థలం: హాలియా మున్సిపాలిటీ, నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 2, 4, 7, 8, 10, 11 వార్డులలో నేడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హాలియా మున్సిపాలిటీ గౌరవ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, పేద ప్రజలకు గృహవసతి కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షితమైన, శాశ్వత నివాసాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా హాలియా మున్సిపాలిటీని గుడిసెలు లేని మున్సిపాలిటీగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. ఖాళీ స్థలం ఉండి గుడిసెలలో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు శాశ్వత గృహాలు అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతా ప్రాతిపదికన చర్యలు చేపడుతోందని వివరించారు. హాలియా మున్సిపాలిటీలో ఇప్పటి వరకు మొత్తం 298 ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. తమ సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరియు మున్సిపాలిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ సలహాదారు నకిరేకంటి సైదులు, 5వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసురాజు, 8వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎండి మజార్ మొయినుద్దీన్, 9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, 10వ వార్డు కౌన్సిలర్ సలహాదారు పిల్లి ఆంజనేయులు, 11వ వార్డు కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్ నాయక్, 12వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్, ఇతర ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిరంజన్ కుటుంబానికి బండ్ల గణెశ్ అండ

## 5లక్షల సాయంగా చెక్కు అందచేత

హన్మకొండ : ప్రాణాంతకమైన వ్యాధితో బాధపడుతున్న హనుమకొండ బాలుడు నిరంజన్ కుటుంబానికి ప్రముఖ చిత్ర నిర్మాత బండ్ల గణెశ్ 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించిన సంగతి తెలిసిందే. శనివారం హనుమకొండ, హనుమాన్ నగర్‌లోని బాలుడి ఇంటికి బండ్ల గణెశ్ వెళ్లారు. నిరంజన్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ తల్లిదండ్రులు రాంగోపాల్ చారి, మానసలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పరమేశ్వర ఆర్ట్స్ ప్రొడక్షన్ తరఫున ఐదు లక్షల రూపాయల చెక్‌ను నిరంజన్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'పవన్ కల్యాణ్ భక్తుడిగా.. ఆయన స్ఫూర్తితో నిరంజన్‌కు ఆర్థిక సాయం చేశాను. దైవసమానులైన పవన్ కల్యాణ్ పరామర్శతో నిరంజన్ విషయం నా దృష్టికి వచ్చింది. మేమందరం ఇలా ఉన్నామంటే పవన్ కల్యాణ్ దయతోనే. నా కూతురి పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నా. ఈ రోజు వచ్చి ఆర్థిక సాయం చేయాలనుకున్నాను. నారా భువనేశ్వరి పుట్టిన రోజున ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం సంతోషంగా ఉంది. నిరంజన్ బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఇప్పుడు రాజకీయాల గురించి మాట్లాడను' అని అన్నారు.

# అరుదైన వ్యాధిగ్రస్తులకు సర్కార్ అండ

## ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ వెల్లడి

అమరావతి,జూన్20 : ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుదైన వ్యాధిగ్రస్థులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు ప్రత్యేక పాలసీ రూపొందించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 'నేషనల్ పాలసీ ఫర్ రేర్ డిసీజెస్-2021'కు అనుగుణంగా నూతన పాలసీని త్వరగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలు, బాధితులకు తోడ్పాటును అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ చెప్పారు. అలాగే మూడు రిఫరల్ కేంద్రాలు, ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రేర్ డిసీజెస్ రిజిస్ట్రీ ఏర్పాటు, వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు పాలసీ తయారీపై సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు సత్యకుమార్ తెలిపారు. మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని పాలసీ తయారీకి సలహాలు, సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. అతి త్వరలో పాలసీని రూపొందించి అరుదైన వ్యాధిగ్రస్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి సత్యకుమార్ ధీమా వ్యక్తం చేశారు.

# మోనాలిసా దంపతులకు రక్షణ

## పోలీసులను ఆదేశించిన కేరళ హైకోర్టు

తిరువనంతపురం,జూన్20 : 'కుంభమేళా గర్ల్' మోనాలిసాకు భద్రత కల్పించటంపై కేరళ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. మోనాలిసా, ఆమె భర్త మొహమ్మద్ ఫర్మాన్‌కు భద్రత కల్పించాలంటూ పోలీసులను ఆదేశించింది. ఆ వివరాల్లోకి వెళితే.. మోనాలిసా, మొహమ్మద్ ఫర్మాన్‌కు ఆన్‌లైన్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారి.. మార్చి 11వ తేదీన తిరువనంతపురంలోని అరుమనూర్ ఆలయంలో హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్నారు. పెళ్లి తర్వాత మోనాలిసా వయసుపై తీవ్ర స్థాయిలో విమర్శలు మొదలయ్యాయి. ఫర్మాన్ తన కూతురిని కిడ్నాప్ చేసి పెళ్లి చేసుకున్నాడని మోనాలిసా తండ్రి మధ్యప్రదేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో 'నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్'కు ఫిర్యాదు కూడా వెళ్లింది. 'నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్' మోనాలిసా వయసుపై దర్యాప్తు చేయగా.. ఆమె మైనర్ అని తేలింది. నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ దర్యాప్తులో బయటపడ్డ విషయాల మేరకు పోలీసులు పలు సెక్షన్ల కింద మోనాలిసా భర్తపై కేసులు నమోదు చేశారు. మధ్యప్రదేశ్ పోలీసులు ఫర్మాన్‌ను అరెస్ట్ చేయడానికి ప్రయత్నించగా.. అతడు కేరళ హైకోర్టును ఆశ్రయించాడు. కేరళ హైకోర్టు ఫర్మాన్ ఖాన్‌ను అరెస్ట్ చేయకుండా స్టే విధించింది. ప్రస్తుతం భార్యాభర్తలు ఇద్దరూ కేరళలోనే ఉంటున్నారు. ఎర్నాకులం సెంట్రల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు ఆదేశాలు ఇవ్వాలని కోరింది. శనివారం మోనాలిసా పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. మోనాలిసా తరఫు న్యాయవాదితో పాటు ప్రభుత్వ ప్లీడర్ వాదనలను విన్న కోర్టు.. పిటిషనర్ ప్రాణానికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని భావించింది. రిట్ పిటిషన్ విచారణ పూర్తయ్యే వరకు మోనాలిసా, ఆమె భర్తకు రక్షణ కల్పించాలని ఎర్నాకులం సెంట్రల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓను ఆదేశించింది. తదుపరి విచారణను జులై 10వ తేదీకి వాయిదా వేసింది.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యకు ప్రాధాన్యం

## -- అనుముల పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతి ప్రారంభం



నల్గొండ జిల్లా ప్రతినిధి । ది క్రైమ్ న్యూస్ । జూన్ 20 అనుముల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా మంజూరైన ప్రీ-ప్రైమరీ (యూకేజీ) తరగతిని హాలియా మున్సిపల్ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో యూకేజీ తరగతిని ప్రారంభించడం హర్షణీయమని తెలిపారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాల విద్యాభివృద్ధి కోసం అనుముల గ్రామంలో అనేక సౌకర్యాలను కల్పించిందని, తన వంతు సహకారంగా పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామచంద్రయ్య గారు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి గారు, ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు గారు, కౌన్సిలర్లు ఎడవెల్లి మేరీ రంజిత్, డి. ప్రసాద్ నాయక్, పిల్లి చంద్రకళ-ఆంజనేయులు, చిట్టిపోలు శ్రీదేవి-కరుణాసాగర్, చెరువుపల్లి ముత్యాలు, నకరికంటి అన్నపూర్ణ-సైదులు, బొంగరాల యేసురాజు, మజార్ మొయినుద్దీన్, కుకుడాల ఆంజనేయులు, నామని సుధాకర్, పోలే మధుసూదన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాధాగాయత్రిని వేధించిన చంపిన భరత్ శ్రీచరణ్

## శ్రీచరణ్ పెద్ద సైకో అన్న స్నేహితురాళ్లు విచారిస్తేనే నిజాలు బయటకొస్తాయని వెల్లడి

హైదరాబాద్,జూన్20 : సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రాధాగాయత్రి తన భర్తతో కలిసి ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీకి ట్రిప్‌నకి వెళ్లి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఇప్పటికే రాధాగాయత్రి మృతిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తమ కుమార్తె మృతికి అల్లుడు శ్రీచరణ్ కారణం అంటూ ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. ఢిల్లీ వెళ్లక ముందు హైదరాబాద్‌లో ఆమె పని చేశారు. ఈనేపథ్యంలో రాధాగాయత్రి మృతిపై.. తన స్నేహితులు సంచలన విషయాలు వెల్లడించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. గతంలో ఆమెని భర్త మానసికంగా వేధింపులకు గురిచేశాడని మృతురాలి స్నేహితులు ఆరోపించారు. తనకు పదేళ్లుగా రాధాగాయత్రి తెలుసునని ఆమె స్నేహితురాలు చరిత తెలిపారు. రాధాగాయత్రి చాలా మంచి వ్యక్తి అని చెప్పారు. చదువులో ఎప్పుడూ ముందు ఉండేదని.... ఎదుటి వారికి మంచి చేయాలనే మనస్తత్వం ఉందని పేర్కొన్నారు. ఆమె లేదనే విషయాన్ని తాము జీర్ణించుకోలేకపోతున్నామని చెప్పారు. గత ఆరునెలలుగా రాధాగాయత్రి చాలా ఇబ్బందులకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లయ్యాక గాయత్రిని శ్రీ చరణ్ ఎప్పుడూ అనుమానిస్తూనే ఉండేవాడని చెప్పారు. తను చెప్పిన విధంగా ఉండాలని.... ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా అనుమానంతో వేధించేవాడని తెలిపారు. గాయత్రి సైకాలజీలో డిగ్రీ కూడా చదివిందని ప్రస్తావించారు. సైకలాజికల్ ఇబ్బందులతో శ్రీ చరణ్ బాధపడేవాడని ఆమె గుర్తించిందని అన్నారు. ఎన్నిసార్లు హింసించిన భర్త వేధింపులు తట్టుకునేదని.... శ్రీ చరణ్ ప్రవర్తనని మార్చాలనుకుని ప్రయత్నించేదని తెలిపారు. ఆమె చనిపోయిన సమయంలో శ్రీ చరణ్ ఏమి జరిగిందో ఇప్పటికీ ఎందుకు చెప్పట్లేదని స్నేహితురాలు చరిత ప్రశ్నించారు. శ్రీ చరణ్ సైకో ప్రవర్తనతో ఉండేవాడని..... అదే విషయం గతంలో తమతో కూడా గాయత్రి చెప్పిందని పేర్కొన్నారు. గాయత్రి మృతిపై మీడియాలో అనేక విధాలుగా ప్రచారం చేస్తున్నారని చెప్పారు. వాస్తవాలు బయటపడేవరకు అవాస్తవాలు ప్రచారం చెయ్యొద్దని కోరుకుంటున్నామని అన్నారు. ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయనే విషయం శ్రీ చరణ్ తల్లిదండ్రులకు తెలుసునని చెప్పుకొచ్చారు. గతంలో యూపీఎస్సీకి గాయత్రి ప్రిపేర్ అవుతానని అడగ్గానే ఆమె భర్త వ్యతిరేకించాడని అన్నారు. అత్తమామలు మాత్రం యూపీఎస్సీ ప్రిపరేషన్‌కి అనుమతి ఇచ్చారని తెలిపారు. పక్కా ప్రణాళికతోనే ముస్సోరికి తీసుకువెళ్లి గాయత్రిని శ్రీ చరణ్ చంపేశాడని ఆరోపించారు. శ్రీ చరణ్ అత్తమామల నుంచి గాయత్రికి ఎలాంటి వేధింపులు లేవని స్పష్టం చేశారు. శ్రీ చరణ్ వేధింపులతో మానసిక ఇబ్బందులకు గాయత్రి గురైందని చెప్పారు. గాయత్రి మృతిపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని కోరారు. శ్రీ చరణ్‌ను సమగ్రంగా విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని స్నేహితురాళ్లు తెలిపారు. గాయత్రికి తెలియకుండా శ్రీ చరణ్ ఆమె బ్యాగ్‌లో జీపీఎస్ ట్రాకర్ పెట్టాడని గాయత్రి స్నేహితురాలు రుక్మిణి వెల్లడించారు. గాయత్రి ఎక్కడికి వెళ్లినా ట్రాకర్ ద్వారా కదలికలు తెలుసుకునేవాడని అన్నారు. జీపీఎస్ ట్రాకర్ గుర్తించి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి భర్తపై కేసు పెడదామని గాయత్రి అనుకున్నారని తెలిపారు. సమాజంలో తల్లిదండ్రుల పరువు పోతుందని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదని అన్నారు. పెళ్లి అయ్యాక చాలా ఇబ్బందులకు గురైందని తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న సమయంలో అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌కి చెప్పి ఏదో విధంగా సీసీ పుటేజ్ వీడియోస్ తీసుకునేవాడని చెప్పుకొచ్చారు. ఆ వీడియోస్ చూపించి ఆమెని ఇబ్బందులకు ఆమె భర్త గురి చేసేవాడని గాయత్రి స్నేహితురాలు రుక్మిణి పేర్కొన్నారు.

# యోధ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు

## ప్రశంసలు కురిపించిన యూఎస్ అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్,జూన్20 : లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మధ్య తీవ్ర విభేదాలు తలెత్తినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నెతన్యాహుపై ట్రంప్ ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన్ను యోధ ప్రధానమంత్రిగా అభివర్ణించారు. వాషింగ్టన్ సమీపంలో ఖతార్ కానుకగా ఇచ్చిన నూతన ఎయిర్‌ఫోర్స్ వన్ విమాన ఆవిష్కరణ అనంతరం ట్రంప్ మాట్లాడారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. అమెరికా, ఇజ్రాయెల్‌ల మధ్య చక్కటి పోరాటం జరిగిందన్నారు. 'నిస్సందేహంగా మేం ఇజ్రాయెల్‌తో చాలా బాగా పోరాడాం. ఆ దేశంతో మాకు గొప్ప సంబంధాలున్నాయి. మేము చాలా శక్తిమంతంగా ఉన్నాం. ఇక బీబీ(నెతన్యాహు).. ఓ యోధుడి లాంటి ప్రధానమంత్రి. ఆయన్ను అలాగే గుర్తించాలి. ఆ ఘనత ఆయనకు దక్కాల్సిందే' అని ట్రంప్ పేర్కొన్నారు. లెబనాన్‌లో ఇజ్రాయెల్ యుద్ధాన్ని కొనసాగించాలని ఆ దేశ ప్రధాని తీవ్ర రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న తరుణంలో ట్రంప్ ఈ రకంగా వ్యాఖ్యానించడం గమనార్హం. ఇక.. లెబనాన్ ప్రాంతంలో ఇజ్రాయెల్ సైనిక చర్యలను, ముఖ్యంగా లెబనాన్‌పై జరగబోయే దాడుల విషయమై ట్రంప్ ప్రస్తావిస్తూ.. అలాంటి నిర్ణయాలపై నియంత్రణ అవసరమన్నారు. యుద్ధాన్ని ముగించేందుకు టెహ్రాన్‌తో ఒప్పందం కుదిరినప్పటికీ.. లెబనాన్‌లో ఇరాన్ మద్దతుగల హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న పోరాటం పట్ల ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల ఓ సంభాషణలోనూ ఆయన నెతన్యాహునుద్దేశించి.. 'నీవు పిచ్చివాడివి. నేను లేకపోతే నువ్వు జైల్లో ఉండేవాడివి. నేనే నిన్ను కాపాడుతున్నాను' అని మాట తూలిన సంగతి తెలిసిందే. కాగా.. ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందాన్ని నెతన్యాహు నిర్వీర్యం చేసే అవకాశముందని అమెరికా నిఘా సంస్థలు ట్రంప్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్టు ది వాషింగ్టన్ పోస్ట్ ప్రచురించింది. ఆ నివేదిక ప్రకారం.. హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ సైనిక చర్యలను కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. ఈ ఏడాది చివర్లో ఇజ్రాయెల్‌లో జాతీయ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో లెబనాన్ నుంచి సైన్యాన్ని ఉపసంహరించుకో బోనని, హెజ్‌బొల్లాతో పోరాటాన్ని తీవ్రతరం చేయాలనే తన సంకల్పాన్ని దేశ ప్రజలకు చూపించడంపైనే నెతన్యాహు రాజకీయ మనుగడ ఆధారపడి ఉందని స్థానిక మీడియా సంస్థలు ఉటంకించాయి.

# వ్యవసాయం అంటే దండుగ కాదు పండుగ అని రైతును రాజును చేసిన కెసిఆర్

## ● ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు దగా రాజ్యం ● ధాన్యం కొనుగోలులో దగ ● రైతు భరోసాకు కోతలు ● రైతు భీమాకు మంగళం పాడిన కాంగ్రెస్ ● మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్

**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం లో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ గతంలో 33 రకాల సన్న వడ్లకు ఇచ్చే బోనస్ ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు రకాల కే కుదించి రైతు కంట కన్నీరు తెప్పిస్తున్నదని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టినారు, అధికారం కోసం రైతులు అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అన్ని రకాల సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తాము అని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక తెప్ప తగలేసినట్లు ఉంది కాంగ్రెస్ వ్యవహారము అని దుయ్యబట్టి రేవంత్ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తాము అని చెప్పిన గొప్పలకు రైతుల తిప్పలు బోనస్ ఇస్తుంది అనే ఆశతో రైతులు సన్నాలనే పండిస్తున్నారు. కానీ ప్రస్తుతం ఏడు రకాల కు మాత్రమే కుదించి రైతులను మోసం చేస్తుంది. అని కాంగ్రెస్ డిఎన్ఏ లోనే మోసం ఉన్నదని విమర్శించినారు, రైతులకు ఏదో చేస్తున్నాము అని చెప్పే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రతి విషయంలో మోసం చేస్తున్నది అధికారంలోకి రాకముందు లగేత్తండి పరిగెత్తండి అని చెప్పి రెండు లక్షల రుణం అని మాయ మాటలు చెప్పి అనేకమందికి ఇవ్వకుండా ఎగ్గొట్టింది రైతు భరోసా ఎకరానికి 15000 అని మోసం చేసింది కాంగ్రెస్ అలాగే ఎరువుల కోసం కళ్ళు కాయలు కాసేలా చేసి లైన్లో నిలబెట్టి అది కూడా ఇవ్వటం చేతగాక ఎటువంటి ప్రణాళిక లేక యాప్ ని తీసుకువచ్చి రైతుల కంట కన్నీరు పెట్టిస్తుంది. ఇప్పుడు సన్న వడ్లకు బోనస్ ఇవ్వటం చేతగాక కేంద్ర ప్రభుత్వంపై సాకులు చెబుతూ ముఖ్యమంత్రి రేవంత్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, డిప్యూటీ మంత్రి బట్టి తమ చేతకానితనాన్ని బయట పెట్టుకుంటున్నారు అని ఘాటుగా విమర్శించినారు. ఇకనైనా అబద్ధపు మాటలు కట్టిపెట్టి రైతులకు సన్న వడ్లకు 33 రకాల సన్న వడ్లకు గతంలో ఇస్తాము అని చెప్పిన 500 రూపాయల చొప్పున ప్రతి బస్తాకు బోనస్ ఇవ్వాలని డిమాండ్, కేవలం ఖమ్మం జిల్లాలోనే ఈ వానాకాలం సీజన్లో 3.20 లక్షల ఎకరాలలో సన్నాల వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచన వేశారని ప్రతి



గింజను రైతుల వద్ద నుండి కొనాలని లేనియెడల రైతులతో ప్రత్యక్ష కార్యాచరణ ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తాము అని హెచ్చరించినారు రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వము మనుగడ కూడా సాధించలేదని అది తెలుసుకొని రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసినారు. ఈ సమావేశంలో మధిర మేజర్ సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్ మధిర మున్సిపాలిటీ బీఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్ వైవిఅప్పారావు రాయపట్నం సర్పంచి కంచం గోపి, టిఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి పల్లపోతు వెంకటేశ్వరరావు వంకాయలపాటి నాగేశ్వరావు ,మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ ధీరావత్ మాధవి, బిఆర్ఎస్ నాయకులు ఆళ్ల నాగబాబు ఆయిలూరి ఉమామహేశ్వర్ రెడ్డి కటికల సత్యనారాయణ రెడ్డి, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, బొగ్గుల వీరారెడ్డి, పల్లపాటి కోటేశ్వరరావు, రాయుడి భద్రయ్య, మొరుబోయిన ప్రసాద్, పరిటాల పూర్ణచంద్రరావు నాగులవంచ రామారావు, కోట కోటేశ్వరరావు ఆరుద్ర కొండలరావు, నీలం రమేష్, అబ్బూరి రామన్, జల్లా ప్రవీణ్, దిల్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న నారాయణ , శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం

## ● పాలడుగు శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ లీడర్

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా నారాయణ, శ్రీ చైతన్య స్కూల్స్ దాదాపుగా 250 స్కూల్స్ లో అక్రమంగా అడ్మిషన్ల ఫీజు అధిక ఫీజులు అని పాఠ్య పుస్తకాలు డ్రెస్ ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తు దోపిడీకి పాల్పడుతున్నారు పైగా అదనంగా టెక్నో, ఒలంపియాడ్, ఇన్ఫినిటీ లెర్న్ వశిష్ట కో స్కూల్ స్ లాంటి పేర్లు పెట్టి దాదాపుగా తెలుగు రాష్ట్రాల్లోనే ఈ రెండు విద్యాసంస్థలో 80% పైగా విద్యార్థులు చదువుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన చరిత్ర వీళ్లదే అని చెప్పవచ్చు. వీళ్లకు కమర్షియల్ కాంప్లెక్స్ లలో కూడా విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇస్తారు వీళ్లకు తెలంగాణలో ఎంఈఓ నుండి మొదలు పాఠశాల కమిషనర్ వరకు డబ్బులతో మేనేజ్ చేసి అనుమతులు తెచ్చుకుంటారు ఒక ప్లే గ్రౌండ్ ఉండదు, ఫైర్ సేఫ్టీ ఉండదు. హాస్టల్స్ కి అనుమతులు అనేది విద్యాశాఖ పరిధిలోకి రాదు. విద్యాశాఖ అధికారుల కు పిర్యాదు చేస్తే ఉమ్మడి రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఆక్ట్ లోనే హాస్టల్స్ కి అనుమతి ఇచ్చే అధికారం పాఠశాల విద్యాశాఖ కు గానీ ఇంటర్మీడియట్ బోర్డు గానీ అధికారాలు లేవు. విద్యాశాఖలో ఉన్న లోపాలను అడ్డుపెట్టుకొని ముఖ్యంగా ఈ నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలు విచ్చల విడిగా అడ్డు అదుపు లేకుండా ఈ యాజమాన్యాలు బరితెగించి దోపిడీకి పాల్పడుతున్నరు. వీళ్లను అదుపు చేసే దమ్మున్న రాజకీయ నాయకుడు తెలంగాణలో లేడు



కెసిఆర్ ప్రభుత్వం ఈ విద్యాసంస్థల ను బ్లాక్ మెయిల్ చేసి ఎలక్షన్ ఫండ్ తీసుకున్నారు. ప్రజాపాలన అని వచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే తీరుగా ఉన్నది. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా విద్య శాఖ మంత్రిగా కేవలం పేపర్ ప్రకటనలకే స్కూల్స్ ఫీజు నియంత్రణ చేస్తాం అని టీవీ, పేపర్, సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రచారం చేసుకుంటారు. ప్రజాపాలనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నికి చిత్త శుద్ధి ఉంటే ప్రత్యక జి,ఓ తీసుకొచ్చి తక్షణమే అమలు చేసి ప్రైవేట్, కార్పొరేట్, ఇంటర్ నేషనల్ స్కూల్స్, కాలేజీల యాజమాన్యాలు కు భయం పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు విద్యా సంస్థలు ఏర్పాటు చేసి విచ్చల విడిగా ఇంటర్ నేషనల్ స్కూల్ స్థాపించి కోట్ల రూపాయలు విద్యా వ్యాపారంగా మార్చారు.. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ వస్తుంది అనడానికి ఇదే నిదర్శనం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ అని తీసుకొచ్చారు కానీ ఏదో ఒక్క దగ్గర తీసుకొచ్చి మెరుగైన, నాణ్యమైన విద్యను అందిస్తాం అని చెప్పడం కాదు. నిజంగా చిత్త శుద్ధి ఉంటే ప్రతి పాఠశాలను, ఆరుట్ల పాఠశాల, నల్గొండలో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కొడుకు మీద ఏర్పాటు చేసిన స్కూల్స్ మాదిరి రాష్ట వ్యాప్తంగా ఏర్పాటు చేసే దమ్ము తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నప్పటికీ ఎందుకు ? ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారు విద్యా, వైద్యం విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని విషయం ప్రజలకు తెలుసు అందుకే ప్రజల్లో మార్పు రావాలని ఓటు కు అమ్ముడు పోతున్న కాలం పాలకులు ప్రజలకు విద్య, వైద్యం అందనిద్రాక్షలాగానే ఉంటుంది. ఇకనైనా ప్రజలు తమ ఓటు హక్కును ఒక్క రూపాయి తీసుకోకుండా ఉండాలి అప్పుడు మాత్రమే పాలకులను నిలదీసి ప్రభుత్వాన్ని నడిపే వాళ్ళను గల్లా పట్టుకుని ప్రశ్నించే రోజులు రావాలి అని కోరుకుంటున్నాను.

# 67 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల ప్రారంభం

**కరీంనగర్ టౌన్, జూన్ 20(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 50వ డివిజన్లో రూ.67 లక్షల వ్యయంతో పూర్తిచేసిన నూతన సీసీ డ్రైన్, సీసీ రోడ్డు ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద కరీంనగర్ నగరానికి రూ.840 కోట్ల అభివృద్ధి ప్రతిపాదనలు ఆమోదం పొందినట్లు వెల్లడించారు. గతంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ద్వారా దాదాపు రూ.1000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు నగరంలో చేపట్టినప్పటికీ, మరోసారి భారీ స్థాయిలో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లభించడం కరీంనగర్ నగరానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిందన్నారు. ఈ నిధులతో నగర మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతం కానుందని పేర్కొన్నారు. రూ.840 కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్కు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను రాబోయే రెండు నెలల్లో సిద్ధం చేసి, అభివృద్ధి పనుల అమలుకు అవసరమైన ప్రతిపాదనలను శరవేగంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ భారీ స్థాయిలో నిధులు సమకూరుస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కుమార్కి నగర ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్ ప్రవీణ్ రావు, కార్పొరేటర్ బండ రమణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజ మార్గం

## ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి యేగి జానకి



**ధర్మపురి, జూన్ 20, (ది క్రైమ్ న్యూస్):** రాజీమార్గమే రాజ మార్గం అని ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి యేగి జానకి పేర్కొన్నారు. శనివారం ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి యేగి జానకి ఆధ్వర్యంలో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 565 పెట్టీ కేసులు, 65 క్రిమినల్ కేసులు పరిష్కరించినట్లు న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల రమేష్, ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, ఉపాధ్యక్షులు మామిడాల శ్రీకాంత్ కుమార్, ఏజీపీ ఇమ్మడి శ్రీనివాస్, లోక్ అదాలత్ మెంబర్స్ గడ్డం సత్యనారాయణ రెడ్డి, రౌతు రాజేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్, హరి ప్రసాద్, సీ ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సైలు మహేష్, రవీందర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# 8వ శనివారం మహా అన్నదాన కార్యక్రమం



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మియాపూర్లో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో 8వ శనివారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. "అన్నదానం మహాదానం" అనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు, కార్మికులు, నిరుపేదలు అన్నప్రసాదం స్వీకరించారు. ప్రతి వారం నిరంతరాయంగా నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. సామాజిక బాధ్యతతో పాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న అట్టేపల్లి రామప్రభు, సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రతి చోట సేవా కార్యక్రమాలు చేపడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినీత్, కరుణాకర్, అజయ్, ప్రశాంత్, వేణు, రాజేందర్, శోభారాణి, వసంత, అరుణ, జ్యోతి, కల్పన, కవిత, రజిత, భావన, సుజాత, ఏఆర్పీ టీమ్ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, కాలనీ పెద్దలు, యువ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హిమాయత్ నగర్ డివిజన్ లోని లిబర్టీ వద్ద ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంబట హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ జై కృష్ణ, అభిషేక్, తదితరులు ఉన్నారు.

# రైతులకు మరింత సులభంగా యూరియా అందేలా యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రైతులకు యూరియా ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా చేయాలనే లక్ష్యంతో రూపొందించిన యూరియా బుకింగ్ యాప్ను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగంలో సాంకేతికతను వినియోగిస్తూ పలు సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. యూరియా కోసం రైతులు అనవసర ఇబ్బందులు పడకుండా, సమయానికి ఎరువులు అందేలా ఈ యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. అందుబాటులో ఉన్న యూరియా స్టాక్ పూర్తయ్యే వరకు బుకింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, రేపటి నుంచి ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ఒకసారి, సాయంత్రం 6గంటలకు మరోసారి యాప్లో బుకింగ్లు ఓపెన్ అవుతాయని వెల్లడించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ అవసరాలకు అనుగుణంగా యూరియాను ముందస్తుగా బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు సరఫరా ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహింపు





**మిర్యాలగూడ, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇరిగేషన్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్)లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి గార్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. వారి నాయకత్వం పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# విచ్చలవిడి అవుతున్న సహజీవనాలు

**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధిర పట్టణంలో ఇటీవలి కాలంలో సహజీవనాలు (లైవ్-ఇన్ రిలేషన్‌షిప్స్) మరియు వివాహేతర సంబంధాలు పెరిగిపోతున్నాయి. ఈ సంబంధాలు గుట్టు చప్పుడు కాకుండా సాగి నన్నాళ్లు ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేదు. ఇరువురు మధ్య ఆర్థికపరమైన సంబంధాలు విషయంలో ఘర్షణలు పెరిగి కేసులు వరకు వెళ్ళటంతో అప్పటివరకు కొనసాగిన సహజీవనాలు అత్యాచారం కేసులుగా నమోదు అవుతున్నారు. దీంతో క్షణికావేశంలో చేసిన తప్పులకి జైలుకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మేజర్లైన స్త్రీ పురుషులు ఇరువురు ఇష్టంతో సహజీవనం చేస్తే తప్పు కాదని కోర్టులు తీర్పు ఇవ్వటంతో పాటు కేసులు నమోదు చేయొద్దని తీర్పు ఉండటంతో పోలీసులు ఏమి చేయలేకపోతున్నారు. ఇటీవల మధిరలో జరిగిన మచ్చుకి కొన్ని సంఘటనలు మాత్రమే పరిశీలిద్దాం. మధిరకు ఉద్యోగ నిమిత్తం వచ్చిన ఒక అధికారితో పట్టణానికి చెందిన ఒక మహిళ వివాహేతర సంబంధం పెట్టుకుంది. కొన్ని నెలలు తర్వాత ఇరువురు మధ్య విభేదాలు రావడంతో ఆమె కేసు పెడతామని బెదిరించడంతో ఆ అధికారి పరువు పోతుందని భయంతో నెలకి ఆమెకు 30 వేల రూపాయలు ఇచ్చే విధంగా



ఒప్పందం చేసుకొని గుట్టు చప్పుడు కాకుండా మధిర నుండి బదిలీ చేయించుకొని వెళ్లిపోయారు. మరో మహిళ మధిర పట్టణంలో చిన్న చిన్న కాంట్రాక్టు పనులు చేస్తున్న వ్యక్తిని వలలో వేసుకుంది. మూడు నెలల తర్వాత డబ్బులు డిమాండ్ చేయడంతో నా దగ్గర లేవు అనడంతో అతనిపై తన కుటుంబ సభ్యులతో అసభ్యంగా ప్రవర్తించాడని తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారు. మరో విచిత్రం ఏంటంటే పెళ్లయి భార్యా పిల్లలతో కుటుంబంతో ఉంటున్న ఒక వ్యక్తి ఒక మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ, ఆ మహిళతో వ్యభిచారం చేయిస్తూ డబ్బులు సంపాదిస్తూ విలాసవంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు ప్రాణ స్నేహితులుగా ఉన్నారు. అందులో ఒక స్నేహితుడు స్నేహానికి ఉన్న గుర్తుగా తన చేతిపై పచ్చబొట్టు పొడిపించుకున్నారు. సీన్ కట్ చేస్తే కొన్ని రోజులకి స్నేహితుడి భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీంతో పచ్చబొట్టు పొడిపించుకున్న వ్యక్తి స్నేహితుడని నమ్మకంగా ఇంటికి తీసుకువస్తే ఇంత దుర్మార్గపు పని చేస్తాడా అని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం చేశాడు. డబ్బులు కోసం కొంత మంది కిలాడీలు సోషల్ మీడియాను ఉపయోగించి విటువులకు వలవేసి వస్తే డబ్బులు లేకపోతే కేసులు అనే కొత్త రకం అనైతిక వ్యవహారాలను మధిరలో మొదలు పెట్టారు. కోర్టు తీర్పులు వీరికి అనుకూలంగా ఉండటంతో యదేచ్ఛగా కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. కుటుంబాలు చిందర వందర అయ్యే ఈ క్షణకావేశపు దురాలవాట్లకు దూరంగా ఉండాలని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు.

# మూడు పంటల రైతు బంధు ఉత్తముచ్చటేనా కాంగ్రెస్ నాయకులు

## ● మాజీ డీసీఎంఎస్ ఛైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి

**ధర్మపురి, జూన్ 20, (ది క్రైమ్ న్యూస్):** మూడు పంటలకు రైతు బంధు ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు కేసీఆర్ ఇచ్చిన రెండు పంటలకే పరిమితశీ చేసి అటు రైతులను ఇటు రాష్ట్ర ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని మాజీ డీసీఎంఎస్ ఛైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్వెచ్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ ఛైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అయ్యోరి రాజేష్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో కామారెడ్డి రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు కేసీఆర్ రెండు పంటలకు రైతు బంధు ఇస్తే మేము మూడు పంటలకు రైతు బంధు ఇస్తామని అలాగే ఏ పంట పండించిన బోనస్ ఇస్తామని అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడేమో రైతులకు మొండి చేయి చూపెడుతుందని వారు ఎద్దేవా చేశారు. గతంలో 33 రకాల పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు 7 రకాల పంటలకు మాత్రమే బోనసు ఇస్తామని ప్రకటించడం ఏంటని ఇది కాదా రాష్ట్ర ప్రజలను మోసం చేసేది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. నిన్న క్యాబినెట్ మీటింగ్ జరిగిన అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కేంద్రం ఎంత మేరకు పంట కొనుగోలు చేయమంటే మేము అంత మాత్రమే పంట కొనుగోలు చేస్తామని చెప్పడం విడ్డురంగా ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు పిడుగు లాంటి వార్త చెప్పడం బాధాకరమని బిఆరెస్ నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు ఇప్పుడు ఏ పంట పండించాలి ఒక వేల పండించిన పంట కొనుగోలు చేయకుంటే మా పరిస్థితి ఏంటని రాష్ట్ర రైతాంగం అయోమయ పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులకు కనీసం ఈ రాష్ట్ర ప్రభుత్వం యూరియా బస్తాలు సరిగా సరఫరా చేయలేని పరిస్థితిలో ఉన్నారని, ఎకరానికి 2 యూరియా బస్తాలు ఇస్తారట ఇప్పుడు ఒక బస్తా ఇస్తే వచ్చే నెలలో ఒక బస్తా తీసుకోవాలట అవి కూడా యాప్ ల ద్వారా మాత్రమే తీసుకోవాలని నిబంధనలు పెట్టడం వలన చదువురాని స్మార్ట్ ఫోన్లు లేని రైతుల పరిస్థితి ఏమిటి అని బిఆరెస్ నాయకులు ప్రశ్నించారు. రాష్ట్ర రైతులు





కేసీఆర్ పాలనలో సంతోషంగా పంటలు పండించడం జరిగిందని, వారికీ సకాలంలో రైతు బంధు, యూరియా అందిందని, ఎద్దు ఏడ్చినా వ్యవసాయం రైతు ఏడ్చినా రాజ్యం ఎప్పటికి బాగుపడదని కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతులకు న్యాయం చేయాలని లేనిచో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని బిఆర్ పార్టీ పక్షాన మాజీ డీసీఎంఎస్ చైర్మన్ది ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, వెల్గటూర్, బుగ్గారం, ఎండపెల్లి, ధర్మారం మాజీ మండల అధ్యక్షులు రాంచందర్ గౌడ్, మహేష్, సింహాచలం జగన్, రాచూరి శ్రీధర్, గొస్కుల జలంధర్ మరియు మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.

# ప్రభుత్వ పాఠశాల సమస్యలపై సర్వే పి డి ఎస్ యు

**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** శనివారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో రిక్కా బజార్ హై స్కూల్ మామిళ్లగూడెం హై స్కూల్ రోటర్ నగర్ ఇంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలల్లో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరిగా బుక్స్ రాక, బాత్రూమ్స్ లేక, సరిగా గదులు లేక, కరెంటు లేక, వాటర్ సమస్యలు మెనూ ప్రకారం పెట్టకుండా ఉన్న పరిస్థితి ప్రభుత్వ పాఠశాలలో ఉంది. మరోపక్క ప్రభుత్వం విద్యార్థులకు మేము బ్రేక్ ఫాస్ట్ ఇస్తున్నాము అని చెప్తున్నారు. కానీ ఎక్కడ అమలు కాని పరిస్థితి కనపడుతుంది. మాటలకు తప్ప చేతల్లో లేదు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల పక్కనే ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తుంటే మీరు ఎందుకు పట్టించుకోవట్లేదు అని చెప్పి అడుగుతున్నాము. మరోపక్క అనుమతులు లేకుండా ప్రైవేటు పాఠశాలలు నడిపిస్తున్న జిల్లా అధికారులు వీటి మీద చర్యలు తీసుకోకుండా ఉంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో బుక్స్ పేరుట అనేక రకాల మీద విద్యార్థులు దగ్గర్నుంచి ఫీజులు వసూలు చేస్తున్న జిల్లా అధికారులు నిద్రపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరిగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువులకు దూరమైతున్నారు. ఓ పక్క ప్రభుత్వ విద్యను బలపేతం చేస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు వరకు కూడా ఎక్కడ అమలు కాని పరిస్థితి కనపడుతుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ మరియు బుక్స్ రాక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంఈఓ ఇన్చార్జి కొనసాగుతున్నారు. రెగ్యులర్ ఎంఈఓ లేరు రెగ్యులర్ డీఈవో పోస్టులను భర్తీ



చేయాలి ఇన్చార్జి అధికారులు ఆఫీసులకు పరిమితం అవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి విద్యార్థులకు మంచి ఆహారం వైద్యం అందించాలని. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించకుంటే పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు విశ్వంత్. తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనలో రైతుల వెన్నెముక విరగ్గొడుతున్నారు

## ● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఆగ్రహం

**కరీంనగర్ టౌన్, జూన్20(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రైతాంగం దేశానికి వెన్నెముకలా నిలిచి, రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలబెట్టిందని, అయితే కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రైతుల వెన్నెముకనే విరగ్గొట్టే పరిస్థితిని తీసుకొచ్చారని బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేంద్రం నిర్ణయించిన కోటా మేరకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని, అదనపు ధాన్యాన్ని కొనబోమని ముఖ్యమంత్రి చెప్పడం తీవ్రంగా ఖండించదగ్గ విషయం. రైతు కష్టపడి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రైతుల్లో భయం, ఆందోళన కలిగిస్తోంది. 2014 నుండి 2023 వరకు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రైతులు రాజుల్లా బతికారు. కానీ రేవంత్ రెడ్డి పాలనలో మళ్లీ రైతుల జీవితాలు దయనీయంగా మారాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో గోదావరి, కృష్ణా నదుల జలాలు ఉన్నా తెలంగాణ రైతుకు ఉపయోగపడలేదు. కరెంట్ లేక మోటార్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం, నీటి కొరతతో రైతులు దశాబ్దాల పాటు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు మళ్లీ అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) రైతు సంక్షేమమే లక్ష్యంగా చారిత్రాత్మక సంస్కరణలు తీసుకువచ్చారు. మిషన్ కాకతీయ ద్వారా సుమారు 45 వేల చెరువులను పునరుద్ధరించి



భూగర్భ జలాలను పెంచడమే కాకుండా, కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా బీడు భూములను సైతం సస్యశ్యామలం చేశారు. తెలంగాణ రైతు కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని జీవీ రామకృష్ణారావు స్పష్టం చేశారు.

# 26వ డివిజన్ ఆదర్శనగర్‌లో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన



**కరీంనగర్ టౌన్, జూన్20(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 26వ డివిజన్ ఆదర్శనగర్‌లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.30.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, కో-ఆప్షన్ సభ్యురాలు చిగురు వెంకటమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల విక్రయాలపై నియంత్రణ ఎక్కడ

## ఆర్టిఐ యాక్టివిస్టు మాసం సుధాకర్ డిమాండ్



**కరీంనగర్ టౌన్, జూన్ 20(ది క్రైమ్ న్యూస్):** విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెరుగుతున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను బలవంతంగా విక్రయిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆర్టిఐ యాక్టివిస్టు మాసం సుధాకర్ డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిర్దిష్ట దుకాణాల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను ఒత్తిడి చేయడం వల్ల వారు అధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని ఆయన ఆరోపించారు. విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఐ), వినియోగదారుల హక్కుల ప్రకారం తల్లిదండ్రులు తమకు నచ్చిన దుకాణాల్లో పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ కలిగి ఉన్నారని తెలిపారు. పాఠశాలలు విద్యా సేవలు అందించాల్సిందే తప్ప వ్యాపార కేంద్రాలుగా మారకూడదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలు పాఠ్యపుస్తకాల జాబితా, యూనిఫాం నమూనా వివరాలను మాత్రమే వెల్లడించాలే తప్ప వాటిని పాఠశాల ఆవరణలో విక్రయించడం లేదా ఒకే దుకాణం నుంచి కొనుగోలు చేయాలని బలవంతపెట్టడం సరికాదన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్య వ్యాపారం కాకుండా సేవగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మరింత కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. "పాఠశాలలు విద్యను అందించాలి గానీ, పుస్తకాలు, యూనిఫాంల వ్యాపారం చేయకూడదు" అనే డిమాండ్ రోజురోజుకూ బలపడుతోందని పేర్కొంటూ, తల్లిదండ్రులు తమ హక్కుల కోసం ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖ అధికారులు స్పందించి, అక్రమ విక్రయాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని మాసం సుధాకర్ కోరారు.

# సిపిఎస్ రద్దు పై ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

- పి ఆర్ టి యు బ్రహ్మారెడ్డి
- పాఠశాలలో ముమ్మరంగా పి ఆర్ టి యు సభ్యత్వంలు





**మధిర ప్రతినిధి, జూన్ 20 (ది క్రైమ్ న్యూస్):** మధిర నియోజకవర్గ ఎర్రుపాలెం మండల పి ఆర్ టి యు శాఖ ఆధ్వర్యంలో రెండోరోజు శనివారం నాడు మండలంలో సభ్యత్వ జనరల్ ఫండ్ క్యాంపెయిన్ చేపట్టినట్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి, బాబురావు పేర్కొన్నారు. రెండవ రోజు మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం సత్యనారాయణపురం వెంకటాపురం జమలాపురం రేమిడిచర్ల ఎర్రుపాలెం తదితర గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటిన కూడా ఉద్యోగుల ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎన్నికలకు ముందు పి ఆర్ సి పెండింగ్ డి ఎ ల ను చెల్లిస్తామని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకోలేకపోవటం శోచనీయమని పేర్కొన్నారు. పి ఆర్ సి తక్షణమే ప్రకటించాలని పెండింగ్ డి ఏలు విడుదల చేయాలని సిపిఎస్ రద్దు పై ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు.. హెల్త్ కార్డు విధివిధానాలు ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు జంగా గురునాథరెడ్డి జిల్లా బాధ్యులు సంగి రెడ్డి వి, నాగరాజు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్ మోహన్ రెడ్డి బాబురావు మండల బాధ్యులు చిన్నప్ప, లూఖ్య రాఘవరావు, రామారావు, రమేష్, రమేష్,గోపి కృష్ణ, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసం కేసులో ఏడుగురు అరెస్ట్

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్ పోలీసులు క్రైమ్ నం.1053/2026లో నమోదైన ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసం కేసును ఛేదించి, సైబర్ మోసాల ద్వారా వచ్చిన అక్రమ నగదును తరలించేందుకు ఉపయోగించిన మ్యూల్ బ్యాంక్ ఖాతాల వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. దర్యాప్తులో నిందితులు బ్యాంక్ ఖాతాలను తెరవడం, ఖాతాదారులను సమకూర్చడం, మోసపూరిత నగదును సేకరించడం, నగదు రవాణా చేయడం, అలాగే వ్యవస్థీకృత సైబర్ నేర ముఠాలకు మనీలాండరింగ్ కార్యకలాపాలను సులభతరం చేయడంలో పాల్గొన్నట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టయిన వారిలో రాపర్తి గౌతమ్, సేనాపతి పెంటయ్య, బోడాల సాయి కుమార్, మురపాకల కుమార్, విజ్జిపు సత్యనారాయణ, మంత్రి సాయి కుమార్, ఉట్ల సత్యనారాయణ ఉన్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం బోడాల సాయి కుమార్ సైబర్ మోసాల ద్వారా వచ్చిన నగదును సేకరించి రాపర్తి గౌతమ్‌కు అప్పగించగా, అతను ప్రధాన నిందితుడు సేనాపతి గణేష్ ఆదేశాల మేరకు ఆ నగదును సేనాపతి పెంటయ్యకు అందజేశాడు. ఈ వ్యవహారంలో మంత్రి సాయి కుమార్ నగదు రవాణా, సరఫరాలో సహకరించినట్లు గుర్తించారు. అనంతరం హైదరాబాద్‌లోని రాయదుర్గం, మణికొండ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఉట్ల సత్యనారాయణను కూడా అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో మ్యూల్ ఖాతాల ఏర్పాటు, ఖాతాదారుల సమీకరణ, మోసపూరిత నగదు సేకరణ, నగదు రవాణా వంటి అంశాల్లో నిందితులు చురుకుగా వ్యవహరించినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇతర లబ్ధిదారులు, ఖాతా సరఫరాదారులు, నగదు నిర్వాహకులు, అలాగే ఈ నెట్‌వర్క్ వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు. డబ్బు కోసం తమ బ్యాంక్ ఖాతాలు, ఏటీఎం



కార్డులు, సిమ్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలు లేదా కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వొద్దని హెచ్చరించారు. అనుమానాస్పద డెలివరీ లేదా ఆర్డర్ లింకులను క్లిక్ చేయకుండా, అధికారిక యాప్‌లు లేదా వెబ్‌సైట్ల ద్వారానే ధృవీకరించాలని సూచించారు. అలాగే ఓటీపీలు, సీవీవీ నంబర్లు, యూపీఐ పిన్ వంటి వివరాలను ఎవరికీ చెప్పవద్దని, సెబీలో నమోదైన బ్రోకర్లు, ట్రేడింగ్ వేదికల ద్వారానే పెట్టుబడులు పెట్టాలని తెలిపారు. బ్యాంకు అధికారులకు కూడా పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. మ్యూల్ ఖాతాల ప్రారంభంలో నిర్లక్ష్యం ప్రదర్శించినా, మోసగాళ్లతో కుమ్మక్కైనా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఖాతాల ప్రారంభంలో కేవైసీ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అనుమానాస్పద లావాదేవీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930కు కాల్ చేయాలి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి. సాయి మనోహర్ తెలిపారు.

# లింగంపల్లిలో రూ.35 లక్షల సామాజిక భవనం ప్రారంభం

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి గ్రామంలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావు, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ, లింగంపల్లి గ్రామంలో అన్ని హంగులతో సామాజిక భవనం నిర్మించుకోవడం ఆనందదాయకమని అన్నారు. సమావేశాలు, సభలు, చిన్న చిన్న వేడుకలు, జన్మదినోత్సవాలు నిర్వహించుకునేలా ఈ భవనాన్ని నిర్మించడం గ్రామ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. లింగంపల్లి గ్రామం ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలుస్తోందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా లింగంపల్లి అండర్‌పాస్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా త్వరలోనే ఆర్‌ఓబీ వంతెన నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని, ప్రజలు ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అనంతరం లింగంపల్లి గ్రామం, వెంకట్‌రెడ్డి కాలనీలో పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలను పరిశీలించారు. సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో రఘునందన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గడ్డం రవి యాదవ్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు మోదీ ప్రభుత్వమే నిదర్శనం: రవికుమార్ యాదవ్

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మహిళా సాధికారతకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే మోదీ లక్ష్యమని, నిజమైన మహిళా సాధికారతకు ఆయన కృషి చేస్తున్న ఏకైక నాయకుడని రవికుమార్ యాదవ్ కొనియాడారు. శనివారం హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పద్మ ఆధ్వర్యంలో, కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ సహకారంతో నూనె లేకుండా, గ్యాస్ వినియోగం లేకుండా ఆరోగ్యకర వంటకాల పోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధికారి ప్రతినిధి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రభుత్వం ఏర్పడి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, మహిళల కోసం అమలు చేస్తున్న పలు సంస్కరణలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళలు పొదుపు సూత్రాలను పాటిస్తూ నూనె లేకుండా, గ్యాస్ వినియోగం లేకుండా రుచికరమైన ఆరోగ్యకర వంటకాలు తయారు చేయడం అభినందనీయం అని అన్నారు. కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మహిళలపై ఉందని, ఈ తరహా కార్యక్రమాలు ఆరోగ్యంపై అవగాహన పెంచుతాయని అన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్, లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, అధ్యక్షులు జితేందర్, విజయలక్ష్మి, పార్వతి, జ్యోతి, సింధూర, లక్ష్మి, శిరీష, నవనీత, అడ్వకేట్ ఆమని, దేవాల్ యాదవ్, రమణయ్య, శ్రీనివాస్ యాదవ్, మనోహర్ గౌడ్, మనోజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# చింతకాని మండలంలో జరిగే సీఎం సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** చింతకాని మండలంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో రైతుమేళా నిర్వహించనున్నట్లు, అట్టి రైతు మేళా లో ఈ నెల 30 న ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నే సభ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మూడురోజుల పాటు నిర్వహించే రైతు మేళా, ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రైతు మేళా విజయవంతానికి పకడ్బందీ ప్రణాళిక, సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కార్యచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఈనెల 28, 29, 30 తేదీల్లో మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రైతు మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 150 స్టాల్స్ ఏర్పాటు చేసే ఈమేళాకు జిల్లా నుండి రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని పండుగలా మార్చుకోవాలని, ఈ అవకాశాన్ని అన్న దాతలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. శాస్త్రవేత్తలు రైతు మేళాలో పాల్గొననున్నందున వారికి బస, రవాణా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో శ్రీరామ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. పురందర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, పిడి మెప్మా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ కళాకారుడు భూక్య వెంకన్న మరణం తీరని లోటు



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సంకకు డప్పు కాళ్లకు గజ్జులు కట్టి సారా (మద్యపానం) ఉద్యమాల్లో, రైతాంగ ఉద్యమాలలో, కూలీల హక్కుల కోసం, దేశంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన కళారూపాలతో ప్రజల్ని చైతన్యంతో పరిచిన అరుణోదయ కళాకారుడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజాపంథా ) తిరుమలాయపాలెం మండలం బిసరాజు పల్లి గ్రామ నాయకుడు భూక్య వెంకన్న కొద్దిసేపటి క్రితం మరణించిన, మరణ వార్త తెలిసిన వెంటనే మాస్ లైన్ ప్రతినిధి బృందం భౌతిక గాయానికి ఎర్రజెండా కప్పి రెండు నిమిషాలు మౌనం పాటించి కుటుంబానికి సంతాపం సానుభూతి తెలియజేసినా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరావు అన్నారు. వెంకన్న మరణించే వరకు పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడిన నాయకుడని, నమ్మిన ఎర్ర జెండా కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడిన భూక్యా వెంకన్న మరణం అరుణోదయ సంస్థకు మాస్ లైన్ పార్టీకి తీరని లోటు అని వెంకన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కంకణ బదులు కావాలని నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిల వ్యవసాయ కార్మిక సంఘం ( ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, మాస్ లైన్ డివిజన్ నాయకులు ఎడ్లపల్లి నవీన్, అరుణోదయ రాష్ట్ర నాయకులు ఆరంపల వెంకన్న, బానోతు శంకర్, పి వై ఎల్ మండల కార్యదర్శి పరిక పల్లి మధు, కత్తుల మల్లయ్య, బోడ రమ్య, నోనావత్ తావూరియా, బానోతు సురేష్, సర్పంచ్ మాలోత్ బద్రు, బండారు నాగయ్య, తాళ్లపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం



**కరీంనగర్ టౌన్, జూన్ 20(ది క్రైమ్ న్యూస్):** నగరంలోని 7వ డివిజన్ పరిధిలో గల హౌసింగ్ బోర్డు కాలనీలో డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ ఆధ్వర్యంలో అపోలో రీచ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. క్యాంప్‌కు వచ్చిన వారికి ఉచితంగా బీపీ, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలతో పాటు గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్షలను వైద్యులు ఉచితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం అపోలో ఆస్పత్రి నుండి వచ్చిన డాక్టర్ల బృందాన్ని ఆమె ఘనంగా సన్మానించారు. తమ డివిజన్ ప్రజల సౌకర్యార్థం ప్రతి 6 నెలలకోసారి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆమె వైద్య బృందాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చందా సుధాకర్, కార్యదర్శి పాల్తేపు సుధాకర్, సభ్యులు గణపతి రెడ్డి, నలువాల రాజేందర్, రవీందర్ రాజు, లక్ష్మీనారాయణ, సుదర్శన్, వీరేశం మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో మా కుమారుడిని జైలుకు పంపారని తల్లిదండ్రుల ఆరోపణ . ...



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో స్థానికంగా సంచలనం రేకెత్తించిన ఈర్ల సురేందర్ కొడుకు బావిలో పడి చనిపోయిన ఘటనలో మా అబ్బాయి సాయి చరణ్ ను అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపించారని అతని తల్లిదండ్రులు కుక్క రవి, అనురాధ ఆరోపించారు. శనివారం జిల్లా న్యాయస్థానం వద్ద తల్లిదండ్రుల మీడియాతో మాట్లాడారు. వారు తెలిపిన వివరాల ప్రకారం. ఈర్ల సురేందర్ కుమారుడు సుమారు ఏడు నెలల క్రితం బంధంపల్లి వద్ద బావిలో పడి మృతి చెందాడని తెలిపారు. ఆ ఘటనకు సంబంధించి తమ కుమారుడు సాయి చరణ్‌కు ఎలాంటి సంబంధం లేకపోయినా, సురేందర్ తన ప్రభావాన్ని ఉపయోగించి తప్పుడు కేసులు నమోదు చేయించారని వారు ఆరోపించారు. "మా కుమారుడిని అన్యాయంగా, అక్రమంగా కేసుల్లో ఇరికించి ఈరోజు జైలుకు పంపించారు. రాజకీయ, ఆర్థిక పలుకుబడితో ఎన్ని కేసులు పెట్టినా మాకు న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది. రానున్న రోజుల్లో న్యాయస్థానం నిజానిజాలను వెలికితీసి న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాం" అని సాయి చరణ్ తల్లిదండ్రులు పేర్కొన్నారు.

# పెద్దపల్లి జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన కలెక్టర్‌కు టీఎన్జీఓ సంఘం సన్మానం




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు నూతన రూపు తీసుకువచ్చి, విద్యార్థుల ప్రవేశాలను గణనీయంగా పెంచడంతో పాటు ఉత్తమ విద్యా ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , జిల్లా విద్యాధికారి శారద రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకోవడం పట్ల పెద్దపల్లి టీఎన్జీఓ జిల్లా సంఘం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీఓ జిల్లా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష గారిని ఘనంగా సన్మానించారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు వారు చేసిన కృషి ప్రశంసనీయమని సంఘ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షురాలు గోపు అనిత, ఉపాధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్, స్వప్న, కలెక్టరేట్ వింగ్ అధ్యక్ష కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, కోశాధికారి రామచంద్రం, శిల్పా, సౌమ్య, రామదేవి, స్వప్న, ప్రవీణ్, సంతోష్, ప్రచేతన్ తదితర టీఎన్జీఓ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. . అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చునీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారుప్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.

# “సభలుంటేనే రైతు భరోసా వస్తుందా.. దొరా?”

● యాసంగి మూడోదఫా మర్చిపోయారా? ● రైతుకు ఎప్పుడొస్తుంది నిజమైన భరోసా?
● అన్నదాత చూపు సభల వైపు! ● మళ్లీ ఊరిస్తున్న రైతు భరోసా పై ది క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం...




**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకంపై రైతుల్లో రోజురోజుకూ నమ్మకం తగ్గి అనుమానాలు పెరుగుతున్నాయి. రైతులకు ఆర్థిక చేయూత అందించాల్సిన ఈ పథకం, ప్రస్తుతం వాయిదాల మీద వాయిదాలు, గొప్ప గొప్ప ప్రకటనలు, భారీ బహిరంగ సభల చుట్టూ తిరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో భూపాలపల్లి వేదికగా జరిగిన సభలో రైతు భరోసా నిధులను మూడు దఫాలుగా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అనంతరం మొదటి దఫా నిధులను లాంఛనంగా వేదిక మీదనే విడుదల చేయగా, రెండో విడత కూడా మరో సభ ద్వారానే రైతుల ఖాతాల్లో జమ చేశారు. అయితే గత యాసంగి సీజన్‌లో మూడు దఫాలుగా చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం, మూడో దఫా నిధులను మాత్రం ఇప్పటికీ విడుదల చేయకపోవడం రైతుల్లో తీవ్ర అసంతృప్తికి, ఆగ్రహానికి కారణమైంది. ముఖ్యంగా చివరి విడతలోనే అధిక మొత్తంలో నిధులు రావాల్సి ఉండటంతో రైతులు తమకు అందాల్సిన సాయం కోసం నేటికీ ఆశగా ఎదురుచూస్తూనే ఉన్నారు. “యాసంగి రైతు భరోసా రాని వాళ్లు ఇక ఆశలు వదులుకోవాలా?” అంటూ దీనంగా ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు సాగు ఖర్చులు పెరుగుతుండగా, మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన సాయం కూడా పూర్తి స్థాయిలో అందకపోవడం వారిని నిరాశకు గురిచేస్తోంది. మూడు దఫాల చెల్లింపుల విధానం రైతుల్లో ఆశించిన స్థాయిలో సానుకూలత తీసుకురాలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో రైతుల అసంతృప్తిని తగ్గించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాలతో ముందుకు వస్తోందనే చర్చ జరుగుతోంది. అయితే ఈసారి అయినా రైతులందరికీ పూర్తిస్థాయిలో భరోసా అందుతుందా అనే సందేహాలు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయి. “భరోసా అందుతుందన్న భరోసానే మాకు లేకుండా పోయింది దొరా ” అంటూ కొందరు రైతులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతి విడత నిధుల విడుదలకు ముందు భారీ సభలు నిర్వహించడం, ప్రత్యేక ప్రకటనలు చేయడం చూస్తుంటే రైతు భరోసా నిధులు సభలతోనే ముడిపడి ఉన్నాయా అనే ప్రశ్న సహజంగానే తలెత్తుతోంది. ఇప్పుడు రైతుల చూపు పంట పొలాల మీద కంటే ప్రభుత్వ సభల తేదీల పైననే నిలిచి ఉన్నదనడంలో ఎలాంటి సందేహం లేదు. “మళ్లీ ఎప్పుడు భారీ బహిరంగ సభ నిర్వహిస్తారు? ఎప్పుడు నిధులు విడుదల చేస్తారు?” అనే చర్చ గ్రామీణ ప్రాంతాల్లో వినిపిస్తోంది. ఈ పరిస్థితి రైతు భరోసా పథకంపై రైతుల నమ్మకం ఎంత మేరకు దెబ్బతిందో చెప్పకనే చెబుతోంది. వానాకాలం సీజన్ ప్రారంభమైనప్పటికీ, రైతులు రైతు భరోసా నిధులను సకాలంలో అందించి సాయం చేస్తుందని రైతన్నలు పెద్దగా ఆశలు పెట్టుకోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకప్పుడు ఆసరాగా భావించిన పథకం పట్ల ఇప్పుడు అనేక అనుమానాలు పెరుగుతున్నాయి. రైతుల ఆశలు, అవసరాలు, ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం త్వరితగతిన స్పష్టత ఇవ్వాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. లేదంటే “రైతు భరోసా” అనే పేరు “ రైతు నిరాశ”గా మారి భరోసా మాత్రం అందని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కేంద్ర నిర్ణయంతో సంబంధం లేకుండా పంట దిగుబడి మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

● ముందుగా ప్రకటించిన 34 రకాల సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలి ● రైతు బీమా ప్రీమియం చెల్లించాలి ● 15 వేల రైతు భరోసాను అమలు చేయాలి ● కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలి ● మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఆ హామీలను పూర్తిగా విస్మరిస్తూ రాష్ట్ర రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేస్తోందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ప్రస్తావించారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతు భరోసాను మూడుసార్లు పూర్తిగా ఎగ్గొట్టి, రెండు పర్యాయాలు 2 ఎకరాలకే పరిమితం చేసిందన్నారు. రైతులు వ్యవసాయ పనుల కోసం పెట్టుబడులు సమకూర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అలాగే రైతు బీమా పథకం అమలులోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సంవత్సరం రైతు బీమా ప్రీమియంను సకాలంలో చెల్లించకపోవడంవల్ల ఇటీవల మరణించిన వేలాది రైతుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కుటుంబాలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.సన్న రకం వడ్లకు బోనస్ చెల్లింపు విషయంలోకూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలో వచ్చిన తర్వాత 34రకాల సన్న వడ్లను పండిస్తేనే బోనస్ ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఆ 34 లోనుండి కేవలం పంట దిగుబడి తక్కువగా వచ్చే 7 రకాల వరిని మాత్రమే పండించాలని షరతులు విధిస్తోందన్నారు. జై శ్రీ రామ్ రకం ఎకరాకు 15నుండి 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని పేర్కొన్నారు. రైతు బోనస్ ను కూడా రానున్న రోజుల్లో క్రమంగా తగ్గించుకొని పూర్తిగా స్వస్తి పలికేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వరి పంట దిగుబడిని మొత్తం కొనడం లేదననే సాకుతో వరి సాగును తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ భారాన్ని తప్పించుకోవాలని చూస్తోందన్నారు. రానున్న ఖరీఫ్ సీజర్లకు ముందే ప్రభుత్వము వరి పంటను కొనుగోలు చేయలేమని చెబుతున్న తీరుకు రాష్ట్రంలోని 70లక్షల మంది రైతులు ఆలోచనలో పడ్డారని పేర్కొన్నారు. యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. పెంచిన యూరియా ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు పదివేల కోట్లతో పంట దిగిబడినంత కొనవచ్చు అని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఆదిశగా ఎందుకు ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వమే 12,000 కోట్లను వెచ్చించి రైతాంగం పండించిన వరి పంట అంతాకూడా కొనుగోలు చేసిందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్ని అడ్డంకులు ఎదురైనా రైతు పెట్టుబడి సహాయాన్ని అందించిందని, రైతు బీమా ప్రీమియంను సకాలంలో చెల్లించి మరణించిన ఎంతోమంది రైతు కుటుంబాలకు ఆసరాగా నిలిచిందన్నారు. ఏనాడు ఎరువుల కొరత రాకుండా అవసరం ఉన్నన్ని మేర యూరియా కాంప్లెక్స్ ఎరువులను అందించిన ఘనత కేసీఆర్ దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలవేళ రైతులకు అనేక రకాల హామీలు ఇచ్చి వాటిని ఈ రెండున్నర ఏళ్ల పాలలోనే పూర్తిగా విస్మరించిందన్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు, ఆచరణలో మాత్రం రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని, రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, రైతు బీమా బకాయిలను చెల్లించాలని, సన్న రకం వడ్ల బోనస్ విషయంలో రైతులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో రైతాంగం తో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు నూనేటి సంపత్, స్రవంతి మోహన్ రావు, సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, పారుపల్లి గుణపతి, కూకట్ల గోపి, వెన్నం రవీందర్, మోబిన్, పెంచల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, సలేంద్ర రాములు, ఫకీర్ యాదవ్, దీకొండ భూమేష్, అనుముల బాపూరావు, కాల్వల ఓదన్న, రేవల్లి తిరుపతి, మియాపూర్ శ్రీనివాస్, పోసాని శ్రీనివాస్, గందె మల్లికార్జున్, తిప్పారపు దయాకర్, ఆరెపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రోడ్డుకు ట్రంప్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నల్లజెండాల ప్రదర్శన

● అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు ధ్వజం
● రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన, పెద్ద ఎత్తున పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు




**సుల్తానాబాద్, జూన్ 20(ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్‌లోని ఫైనాన్స్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడలో గల అమెరికా కాన్సులేట్ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ కెనాల్ వద్ద నల్ల జెండాలతో తీవ్ర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచవ్యాప్తంగా అకారణమైన యుద్ధాలను సృష్టించి అనేక లక్షల మంది ప్రాణాలను, మానాలను హరించి వేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. ఆంక్షల పేరుతో భారతదేశంపై అనేక ఆర్థిక భారాలు మోపుతోందని, దీనివల్ల మన దేశంలోని పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులకు కారణమైన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేరును మన రాష్ట్ర రాజధానిలోని ఒక కీలక రోడ్డుకు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. నియంతృత్వానికి, అప్రజాస్వామిక విధానాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉంటూ, ప్రజల రక్తమాంసాలను పీల్చి పిప్పి చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాద అధ్యక్షుణ్ణి పొగడడం, ఆయన పేరును ఇక్కడ పెట్టడం చూస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వ ‘ప్రజా పాలన’ వైఖరిలో మార్పు వచ్చిందని భావించవలసి వస్తుందని ఆయన విమర్శించారు. డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న దుర్మార్గాలపై అమెరికా దేశంలోనే తీవ్ర వ్యతిరేకత వస్తోందని, కానీ ఇక్కడ నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రంప్‌కు సాగిలపడడం వల్లే ఈరోజు దేశ ప్రజలపై అనేక ఆర్థిక భారాలు పడుతున్నాయని ధ్వజమెత్తారు. అటువంటి దుర్మార్గుడు, ప్రజా వ్యతిరేకి అయిన ట్రంప్ పేరును రోడ్డుకు పెడితే ఈ ప్రభుత్వంపై కూడా ప్రజల తిరుగుబాటు మొదలవుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి, తన తప్పుడు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు తాండ్ర అంజయ్య, రైస్ మిల్ మస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, ఉపాధ్యక్షుడు బండారి తిరుపతి, నాయకులు బ్రహ్మాచారి, రాజయ్య, ఓదెలు, ప్రసాద్, రమేష్, మల్లేష్, శీను, సతీష్, శ్రీకాంత్, రవీందర్, శివ, రాజు, వెంకటేష్, మహేందర్, రవి, సది, శివప్రసాద్, కిరణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

- జూన్ చివరి వరకు బడిబాట కార్యక్రమాలు
- రేపటి నుండి 45 రోజుల పాటు సంసిద్ధత తరగతులు
- సమీక్షా సమావేశంలో మండల విద్యాధికారి ఏ.రాజయ్య





**సుల్తానాబాద్, జూన్ 10(ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఏ. రాజయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులతో ఆయన అధ్యక్షతన విద్యా విషయాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజయ్య మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈ జూన్ మాసం చివరి వరకు బడిబాట కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల అధ్యక్షులు, సభ్యుల సహకారంతో విద్యార్థుల నమోదు (ఎన్రోల్మెంట్) పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. రేపటి నుండి పాఠశాలల్లో 45 రోజుల పాటు విద్యార్థులకు ప్రత్యేక సంసిద్ధత తరగతులు నిర్వహించాలి. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్ )లో భాగంగా జూలై మొదటి వారంలో విద్యార్థులకు బేస్‌లైన్ పరీక్షలు నిర్వహించి, వారి సామర్థ్యాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఉపాధ్యాయులు, విద్యార్థుల ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్‌ను ప్రతిరోజూ సకాలంలో యాప్‌లో నమోదు చేయాలి. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. దివాకర్, ఎస్. రత్నాకర్ రెడ్డి, వి. కవిత, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల రిసోర్స్ పర్సన్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఎంఐఎస్ సిబ్బంది, సీసీఓ లు పాల్గొన్నారు.

# నిత్యం యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం: జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్



**సుల్తానాబాద్, జూన్ 20 (ది క్రైమ్ న్యూస్):** ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సుల్తానాబాద్ మండల న్యాయ సేవ అధికార సంస్థ, బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి దుర్గం గణేశ్ మాట్లాడుతూ.. యోగా చేయడం ద్వారా శరీరంలోని అన్ని అవయవాలకు మంచి వ్యాయామం లభిస్తుందన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవితంలో ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను దూరం పెట్టవచ్చని సూచించారు. అనంతరం, కోర్టు సిబ్బందికి, న్యాయవాదులకు యోగా శిక్షణ ఇచ్చిన మాస్టర్ యెల్లే మల్లేశంను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని జరిగిన రోడ్డు ప్రమాదం సింగరేణి ఉద్యోగి మృతి

**మోటార్ సైకిల్ ను ఢీకొట్టిన బొలెరో వాహనం**

**గోదావరిఖని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి ఉద్యోగి ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. గోదావరిఖని ఒకటో పట్టణ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కే మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం, మందమర్రి ప్రాంతానికి చెందిన కుమ్మం రాజు శనివారం కరీంనగర్ ఆసుపత్రిలో కన్నుమూశారు. సింగరేణి ఉద్యోగి అయిన కుమ్మం రాజు 18-6-2026 రోజున సాయంత్రం 5 గంటల సమయంలో గోదావరిఖనిలో పని ఉండి మందమర్రి నుండి బయలుదేరి తన స్నేహితుని దగ్గరికి వచ్చారు. తిరిగి మందమర్రి వెళు ్తుండగా 19-6-2026 రోజున తెల్లవారు జామున ఉదయం 3 గంటల సమయంలో గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా వద్ద ప్రమాదం జరిగింది. రాకేష్ టాకీస్ వైపు నుండి బస్టాండ్ వైపు మోటార్ సైకిల్ పై వెళ్తున్న రాజును, బొలెరో వాహన డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ పై నుండి కింద పడిన రాజు తలకు, పక్కటెముకలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని మెడికవర్ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించారు. మృతుని తండ్రి కుమ్మం సమ్మయ్య ఇచ్చిన దరఖాస్తు మేరకు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విశ్వజి

## లిచీ.. ఆరోగ్యానికి మాలచ్చి: తిన్న కొద్దీ తిన బుద్ధవుతుందండి



లిచీ.. వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఎన్నో ఉన్నాయి. ఇందులో పీచు పుష్కలంగా ఉంటుంది. సక్రియ జీర్ణవ్యవస్థకు ఎంతగానో మేలు చేస్తుంది. ఇది ప్రేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సీ అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెరుగుతుంది. ఈ వర్షాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తాయి. ఫైబర్ ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు చాలా అవసరం. ఈ పండులో నీరు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తక్కువ కేలరీలు, అధిక నీటి శాతం ఉండటం వల్ల బరువు తగ్గడానికి లిచీ తోడ్పడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మం పాలిపోవడాన్ని తగ్గిస్తాయి. అలాగే- అధిక నీటి శాతం.. శరీరాన్ని హైడ్రేట్ ఉంచుతుంది. ఫలితంగా- చర్మం కాంతివంతంగా ఉంటుంది. లిచీలోని విటమిన్ సీ.. మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని దృఢంగా, మృదువుగా, కాంతివంతంగా ఉంచుతుంది. కొల్లాజెన్ చర్మ ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. లీచీలో ఉండే విటమిన్లు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. మంటను తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని పెంపొందించగలవు. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతగానో మంచిది. పొటాషియం సమృద్ధిగా ఉండే లీచీ వంటి పండ్లు శరీరంలోని సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఇది రక్తపోటును ఆరోగ్యకరమైన స్థాయిలో ఉంచడానికి సహాయపడుతుంది. లిచీలో కాపర్, ఐరన్ అధికం. ఇవి మన శరీరంలో ఉండే ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి చెందడానికి సహాయపడతాయి. రక్త ప్రసరణను మరింత మెరుగుపరుస్తుంది. అధిక పొటాషియం, తక్కువ సోడియం ఉండటం వల్ల రక్తపోటును అదుపులో ఉంటుంది. హైబీపీ ఉన్న వాళ్లు దీన్ని తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి. ఐరన్, కాపర్, కాల్షియం, ఇతర ఖనిజాలు అధికంగా ఉండటం వల్ల లిచీ.. ఎముకలను ధృడంగా ఉంచగలుగుతుంది. వయస్సు మీద పడుతూ వస్తుండటం వల్ల సహజంగానే ఎముకలు పెళుసుగా మారుతుంటాయి. అలాంటి పరిస్థితిని నివారించడంలో సహాయపడుతుంది లిచీ ఫ్రూట్. ఈ పోషకాలు ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి వల్ల కణాలకు కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. ఇది సమగ్ర ఆరోగ్యాన్ని పెంపొందించే అద్భుతమైన ఔషధంగా పని చేస్తుంది. పులుపు, తీపి, వగరు వంటి రుచులు ఉంటాయి లిచీలో. తినడానికీ బాగుంటుంది.



## ఈ నూనె వాడితే నవ యవ్వనం, సౌందర్యం డబుల్!

చాలామంది నేటి రోజుల్లో అందం కోసం చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. రకరకాల మాయిశ్చరైజింగ్ ప్రొడక్ట్స్ ఉపయోగిస్తున్నారు. అంతే కాదు చాలా యాంటీ ఏజింగ్ క్రీములను కూడా ఉపయోగిస్తున్నారు. ముఖం మీద ముడతలు రాకుండా, అకాల వృద్ధాప్యం రాకుండా చాలా జాగ్రత్తలే తీసుకుంటున్నారు. అయితే వృద్ధాప్యం త్వరగా రాకుండా నివారించటం కోసం కొన్ని రకాల ఆయిల్స్ వాడుతున్నారు. అటువంటి వాటిలో ఒక బెస్ట్ ఆయిల్ గురించి ఈ రోజు మనం తెలుసుకుందాం. గంధపు నూనెతో చాలా లాభాలు గంధపు నూనె యాంటీ ఏజింగ్ ఆయిల్ గా చాలా బాగా పని చేస్తుంది. గంధపుచెట్టు నుండి గంధపు నూనెను తయారు చేస్తారు. గంధపు చెక్కల నుండి తయారయ్యే ఈ సుగంధ భరితమైన గంధపు నూనె మన చర్మ ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుంది.. ఈ నూనె అన్ని శారీరక, మానసిక రుగ్మతల యొక్క చికిత్సల కోసం ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగిస్తారు. గంధపు నూనెను మానసికంగా మనం రిలాక్స్ అవ్వటానికి ఉపయోగిస్తారు. %సూశ్రీంశీ =ఝు% సినిమానే అనుకున్నాం..పాటలు కూడా ఇంత దారుణంగా ఉన్నాయ్ ఏంటీ బ్రో..! గంధపు నూనె సహజమైన మాయిశ్చరైజర్ గంధపు నూనె ఒక అద్భుతమైన సహజమైన మాయిశ్చరైజర్ గా పనిచేస్తుంది. గంధపు నూనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది శరీరంపై వచ్చే రాష్ మరియు వాపు వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది శరీరాన్ని డీహైడ్రేట్ గా ఉంచుతుంది.అన్నిటికంటే ముఖ్యంగా గంధపు నూనెలో ఉంటే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఏజింగ్ లక్షణాలు త్వరగా రాకుండా కాపాడతాయి. చర్మానికి, జుట్టుకు బెస్ట్ గంధం నూనె గంధపు నూనెలో యాంటీ బ్యాక్టీరియల్ తో పాటు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇవి మన ముఖంపై వచ్చే మొటిమలను నయం చేయడానికి చర్మం పై ఉన్న మచ్చలు, మరకలను తొలగించడానికి ఉపయోగపడతాయి. గంధపు నూనెలో ఆస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ దృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. చర్మానికి, జుట్టుకి, ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి మాత్రమే కాకుండా దీనిని అందం ఇనుమడింప చేయడానికి కూడా ఉపయోగిస్తారు. %ూశీషవతీవం దీఎ% గంధపు నూనెతో ఈ సమస్యలకు పరిష్కారం గంధపు నూనెతో ఎగ్జిమా, సోరియాసిస్ వంటి అనేక చర్మ సంబంధిత సమస్యలు తగ్గుతాయి . ఇది చర్మం యొక్క అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. త్వరగా ముసలితనం రాకుండా చేస్తుంది . గంధపు నూనెను రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల స్కిన్ టోన్ మెరుగుపడుతుంది . కాబట్టి అనేక సమస్యలకు గంధపు నూనె చక్కని పరిష్కారం. వాడే ముందు. కాస్త చేతికి రాసుకుని టెస్ట్ చేసుకున్నాకే మీ స్కిన్ కు సరిపడితేనే వాడండి.

## హీరో, హీరోయిన్స్ సీక్రెట్‌గా తినే బ్రేక్ ఫాస్ట్ ఇదే!



చద్దన్నం.. ఈ పేరు వింటేనే చాలా మందికి నోరూరిపోతుంది. పల్లెటూర్లలో ప్రతి ఒక్కరికీ చద్దన్నం సుపరిచితమే. రాత్రి మిగిలిన అన్నాన్ని నీళ్లలో లేదా పెరుగులో నానబెట్టి ఉదయాన్నే తినడాన్ని చద్దన్నం అంటారు. దీన్ని పేదవాడి ఆహారంగా చాలా మంది భావిస్తారు. కానీ చద్దన్నంలో పోషకాలు అధికంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనిని ఇప్పుడు సినీ నటీనటులు సైతం ఉదయాన్నే తింటున్నారు. జగపతిబాబు, సమంత, నిధి అగర్వాల్‌తో సహా పలువురు ప్రముఖులు కొన్ని సందర్భాల్లో వారే స్వయంగా వెల్లడించారు. చద్దన్నం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. చద్దన్నంలో పోషకాలు: చద్దన్నంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా, ఇది విటమిన్ బి12 కు గొప్ప మూలం. దీనిలో విటమిన్ బి, ఐరన్, పొటాషియం , కాల్షియం వంటి ఖనిజాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, చద్దన్నంలో ప్రోబయోటిక్స్ కూడా ఉంటాయి, ఇవి జీర్ణక్రియకు సహాయపడతాయి. చద్దన్నం తినడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు: %=వషీఎఎవఅనవం ఖీశీతీ్శీబ% "ఈ ఆహారాలతో క్యాన్సర్ రిస్క్.. తినటం మానేయండి!" చద్దన్నంలో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణక్రియకు సహాయపడతాయి. ఇది మలబద్ధకం , ఇతర జీర్ణ సంబంధిత సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఇది రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. చద్దన్నం శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఇది వేసవిలో వడదెబ్బను నివారించడానికి సహాయపడుతుంది. చద్దన్నంలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇది వివిధ రకాల వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. %ూశీషవతీవం దీఎ% చద్దన్నంలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది, ఇది ఎముకలను బలపరుస్తుంది. ఇది బోలు ఎముకల వ్యాధిని నివారించడానికి సహాయపడుతుంది. దీనిలోని పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. చద్దన్నంలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీనిలో ఉండే కాల్షియం ఎముకలను బలపరుస్తుంది. జుట్టుకు పోషణను అందిస్తుంది , దానిని బలపరుస్తుంది. చద్దన్నం ఎలా తయారవుతుంది? రాత్రి వండిన అన్నాన్ని నీటిలో లేదా పెరుగులో నానబెట్టి ఉదయాన్నే తినడాన్ని చద్దన్నం అంటారు. ఇలా నానబెట్టడం వల్ల అన్నంలో కొన్ని మార్పులు జరుగుతాయి, ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం మంచిది. మీరు దీన్ని పెరుగుతో లేదా నీళ్లతో కలిపి తినవచ్చు. మీరు కావాలంటే కొంచెం ఉప్పు మరియు ఉల్లిపాయ కూడా కలుపుకోవచ్చు.

## మంట పెడుతున్న మూత్రం.. క్యాన్సర్ లక్షణామే?

ప్రతి ఏటా ఫిబ్రవరి 4న వరల్డ్ క్యాన్సర్ డే నిర్వహించబడుతుంది. ప్రజల్లో క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం, ఈ ప్రాణాంతక వ్యాధితో పోరాడటానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలను బలపేతం చేయడం దీని వెనుక ఉన్న ఉద్దేశం. చెడు ఆహారపు అలవాట్లు చెడు జీవనశైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడుతున్నవారి సంఖ్య భారీగా పెరుగుతుంది. ఈ ప్రాణాంతక వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించగలిగితే దీనిని విజయవంతంగా జయించవచ్చు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రాణాలు కోల్పోక తప్పదు.అయితే ప్రారంభ దశలోనే క్యాన్సర్ లక్షణాలను గుర్తుపట్టడం అంత ఈజీ కాదు. ఎందుకంటే 99 శాతంమందికి అవి క్యాన్సర్ లక్షణాలు అని తెలియదు. క్యాన్సర్ వస్తే కనిపించే లక్షణాలు ఇవే: బరువు తగ్గిపోవడం అమెరికన్ క్యాన్సర్ సొసైటీ తెలిపిన వివరాల ప్రకారం..క్యాన్సర్ సోకినవారిలో చాలామంది వేగంగా బరువు తగ్గిపోతుంటారు.పాంక్రియాస్, కడుపు, ఊపిరితిత్తులు, అన్న వాహిక క్యాన్సర్ లు వచ్చినప్పుడు ఇలా జరుగుతుంటది. "ఏప్రిల్ లో ఏనుగు కుంభస్థలాన్ని బద్దలు కొట్టే రాశులవారు వీరేనన్న శని!" తరచూ జ్వరం క్యాన్సర్ రోగుల్లో జ్వరం అనేది సాధారణ లక్షణం. క్యానర్స్ పుట్టిన దగ్గర నుంచి ఇతర అవయువాలకు వ్యాప్తి చెందేటప్పుడు జ్వరం వస్తుంది. క్యాన్సర్ లక్షణాల్లో అలసట కూడా ఒకటి. విశ్రాంతి తీసుకున్నా కూడా రోగులు అలసట నుంచి బయటపడలేరు. లుకేమియా వంటి కొన్ని క్యాన్సర్ లలో అలసటే తొలి లక్షణం. పెద్ద పేగు లేదా కడుపు క్యాన్సర్లు రక్తహీనతకు కారణమవుతాయి. చర్మ మార్పులు చర్మంపై కొత్త మచ్చలు, పుట్టుమచ్చలలో మార్పులు లేదా చర్మం రంగు మారడం వంటివి క్యాన్సర్ యొక్క లక్షణాలు కావచ్చు. %ూశీషవతీవం దీఎ% గాయాలు మానకపోవడం శరీరంపై ఏర్పడిన గాయాలు చాలా కాలం పాటు మానకపోతే అది క్యాన్సర్ సంకేతంగా పరిగణించబడుతుంది.

# మార్కెట్

## టారిఫ్‌ల ప్రభావం స్వల్పమే

### ఎస్బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి

హైదరాబాద్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్‌పై రోజుకొక బాంబు పేలుస్తుండటంపై బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి స్పందించారు. ఈ ప్రతీకార సుంకాల విధించడం వల్ల భారత్‌పై స్వల్ప ప్రభావం మాత్రమే చూపనున్నదన్నారు. హైదరాబాద్‌లో బ్యాంక్ అనుబంధ సంస్థ ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ శాఖను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..టెక్స్‌టైల్స్, జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ, సముద్రపు ఉత్పత్తులపై ప్రభావం చూపనున్నప్పటికీ మిగతా రంగాలపై పెద్దగా చూపదన్నారు. టారిఫ్‌లపై రెగ్యులేటరీలతో కలిసి పనిచేస్తున్నట్టు, త్వరలో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. ట్రంఫ్ టారిఫ్‌లతో ఒక భారతేకాదు ఇతర దేశాలు కూడా తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. మరోవైపు, గ్రూపునకు చెందిన ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ అండ్ అసెట్ మేనేజ్‌మెంట్, ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్ సంస్థలు ఐపీవోకి వచ్చే అవకాశాలున్నాయని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లలో భవిష్యత్తులో 30 బీమా శాఖలను నెలకొల్పబోతున్నట్టు ఆయన ప్రకటించారు. వీటిలో తెలంగాణలో 15, ఏపీల్లో మరో 15 శాఖలను ప్రారంభించనున్నది. ఇరు రాష్ట్రాల్లో చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఆరోగ్య బీమా పాలసీలు తీసుకోలేదని, వారికి అన్ని రకాలుగా సేవలు అందించాలనే ఉద్దేశంతో 2,100 హాస్పిటల్స్‌తో జట్టుకట్టినట్టు చెప్పారు. దీంతో రోగులకు అరగంటలో నగదు రహిత సేవలు అందించడానికి వీలు పడుతుందన్నారు.



## కారుకు ఆ పేపర్స్ లేకుండా టోల్ గేట్ దాటితే ఆటోమేటిక్‌గా భారీ పెనాల్టీ..!!



దేశంలో రోజురోజుకూ వాహనచట్టాలను ఉల్లంఘిస్తున్న వ్యక్తుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. ప్రజలను ప్రభుత్వాలు ఎన్నిసార్లు దీనిపై అప్రమత్తం చేసినప్పటికీ వాహనదారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావటం లేదు. ఇన్సూరెన్స్ విషయంలో అప్రమత్తంగా ఉండని పరిస్థితిపై ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. వివరాల్లోకి వెళితే దేశంలో తొలిసారిగా ఒడిశా ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ పేపర్లు లేని వాహనదారులకు ఈపెనాల్టీలు అందించటానికి నిర్ణయించింది. దీనికోసం టోల్ ప్లాజాల వద్ద ఈ-డిటెక్షన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తోంది. మ్నెదటిసారి తప్పుచేసిన వ్యక్తులకు రూ.2,000 పెనాల్టీ విధించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే 3 నెలల వరకు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉన్నట్లు వెల్లడైంది. "బెంగళూరులో వణికిపోతున్న తెలుగు టెక్కీలు..! కొత్త రచ్చతో నిద్ర పట్టట్లే.. " ఒకసారి కంటే సార్లు ఇలా దొరికిన వాహనదారులపై రూ.4,000 పెనాల్టీ విధించనున్నట్లు వెల్లడించారు. 1988 మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 146 ప్రకారం ప్రజా రహదారులపై నడిచే ప్రతి మోటారు వాహనానికి చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉండాల్సి ఉంది. వాస్తవానికి అనేక ప్రైవేట్, కమర్షియల్ వాహనాలు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ లేకుండా రోడ్లపై నడుస్తున్నాయి. దీని వల్ల రోడ్డు ప్రమాదాల బాధితులకు పరిహారం నిరాకరించబడుతుందని ఒడిశా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. అయితే కొత్త వ్యవస్థతో చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ లేని వారు ఏదైనా సంఘటన జరగడానికి ముందే ప్రతిదీ పొందేలా ఒడిశా ప్రభుత్వం నిర్ధారిస్తుంది. వాస్తవానికి ఈడిటెక్షన్ వ్యవస్థను బిహార్ రాష్ట్రంలోని 32 టోల్ ప్లాజాల్లో ఇలాంటి వ్యవస్థను ఉంచింది. దీని ద్వారా పొల్యూషన్ సర్టిఫికెట్లు లేని వాహనాలను గుర్తించటానికి వినియోగిస్తున్నారు. పొల్యూషన్ సర్టిఫికెట్ లేదని గుర్తించిన వాహనాలకు రూ.10 వేలు పెనాల్టీ విధించబడుతోంది. ఈ వ్యవస్థలను ట్రయల్స్ కోసం ప్రవేశపెట్టినప్పుడు కేవలం 2 రోజుల్లోనే 5,000కి పైగా ఈ-చలాన్లు జారీ చేయబడినట్లు బీహార్ నివేదించింది. రానున్న రోజుల్లో ఈ వ్యవస్థను బీహార్ పాట్నా, ముజఫర్‌పూర్, భాగల్పూర్ సహా ఇతర స్మార్ట్ సిటీలకు విస్తరిస్తామని పేర్కొంది. దీనిని భవిష్యత్తులో దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి వ్యవస్థను వాహన చట్టాలను ఉల్లంఘించే వాహనదారులపై ప్రయోగించనున్నట్లు తెలుస్తోంది.

## ఎల్‌ఐసి కస్టమర్లు జాగ్రత్త.. ఈ మొబైల్ యాప్ మీ డబ్బును మింగేస్తుంది,

టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతుందో ఆర్థిక మోసాలు కూడా అదే రీతిలో పెరిగాయి. వీటి వల్ల ఎక్కువగా మోసపోయేది కూడా సామాన్యులే. ప్రస్తుతం నేటి ప్రపంచంలో ఎన్నో రకాల మోసాలు ఎక్కడో ఓ చోట జరుగునే ఉన్నాయి, దీనివల్ల ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు రెండు నిమిషాల్లో మాయమవుతుంది. తాజాగా దినికి సంబంధించి ఎల్‌ఐసి కూడా మోసపూరితమైన యాప్‌ల గురించి ప్రజలను హెచ్చరించింది. ఎల్‌ఐసి జారీ చేసిన నోటీసు ఇండియా యాప్ అని చూపించే ఫేక్ యాప్‌ను మీరు ఉపయోగిస్తే లేదా చుసిన తమకు సమాచారం అందజేయాలని %ూ×జ% ఇటీవల నోటీసు జారీ చేసింది, ఎల్‌ఐసి పేరుతో కనిపించే ఇలాంటి యాప్ నిజం కాదు. దీని వల్ల మీ డబ్బును కోల్పోయే అవకాశం ఉంది. ఈ కారణంగా ఇలాంటి మొబైల్ యాప్‌ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నాము. దీనితో పాటు మీ అన్ని ట్రాన్సక్షన్ అఫీషియల్ వెబ్‌సైట్ సహాయంతో మాత్రమే చేయాలని లేదా డబ్బును డిజిటల్ యాప్ ద్వారా ట్రాన్సక్షన్ చేయాలని కూడా తెలియజేసింది. " ఎల్‌ఐసి గతంలో కూడా నోటీసు జారీ గత ఏడాది సెప్టెంబర్‌లో కూడా ఒక నోటీసు జారీ చేసింది.

## రెండు నగరాలకు బ్లాక్‌రాక్.. హైరింగ్ 1200, హైదరాబాదీలు గెట్ రెడీ..

అమెరికాలో కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రాకతో ప్రస్తుతం జాబ్ మార్కెట్లో అనేక మార్పులు రాబోతున్నాయి. అనేక కంపెనీలు తమకు అవసరమైన నిపుణులను నేరుగా రిక్రూట్ చేసుకునేందుకు హెచ్1బి వీసాల పరిమితి ప్రభావాలు ఉన్నందున కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నాయి. ఈ క్రమంలో చాలా సంస్థలు తమ అవసరాలను తీర్చుకునేందుకు ఇతర దేశాల్లో ఆఫీసుల విస్తరణ ప్రణాళికతో ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో అమెరికాకు చెందిన ప్రపంచంలోనే అతిపెద్ద అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ బ్లాక్‌రాక్ తన వ్యాపారాన్ని ఇండియా కేంద్రంగా విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా ఏఐ సామర్థ్యాలను భారతదేశంలో విస్తరించాలని ప్లాన్ చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద అసెట్ మేనేజర్ ఇందులో భాగంగా ముంబై, న్యూఢిల్లీకి సమీపంలోని గురుగ్రామ్‌లలో తన %ఱఎబఎ% కేంద్రాల కోసం నియామకాలు చేపడుతోంది. ప్రస్తుత నియామకాలతో కంపెనీ భారతీయ ఉద్యోగుల సంఖ్య 3,500కి పెరుగుతుందని వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ విస్తరణ కారణంగా ఎక్కువ మంది డేటా సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు కలిగి ఉంటారని వెల్లడైంది. ఇదే క్రమంలో కంపెనీ బెంగళూరు ఐటీ హబ్ లో ఏర్పాటు చేస్తున్న గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్ కోసం కూడా ఉద్యోగుల నియామకాన్ని కొనసాగిస్తోంది. బెంగళూరులో దాదాపు 1500 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సమాచారం. అయితే దీనికి సంబంధించి రాయిటర్స్ నివేదికపై ఇప్పటి వరకు బ్లాక్‌రాక్ నేరుగా స్పందించలేదు.

# ఆంధ్రప్రదేశ్

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు కీలక బాధ్యతలు

### ఎఫ్ఏటీఎఫ్‌కు వైస్‌ప్రెసిడెంట్‌గా మధ్యప్రదేశ్ ఐఏఎస్

న్యూఢిల్లీ,జూన్20 : ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు తాజాగా కీలక బాధ్యతలు లభించాయి. టెర్రరిస్టుల ఆర్థికమూలాలు, అక్రమ నగదు రవాణా నెట్వర్క్‌లను దెబ్బతీసేందుకు ఏర్పాటు చేసిన ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్)కు వైస్‌ప్రెసిడెంట్‌గా మధ్యప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారి వివేక్ అగర్వాల్ ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఉగ్రవాదులకు నిధులు అందకుండా అంతర్జాతీయంగా చేపడుతున్న చర్యల్లో భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యానికి ఇది నిదర్శనమని రణధీర్ జైస్వాల్ చెప్పారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు ఇది ఒక భారీ విజయమని వ్యాఖ్యానించారు. ఎఫ్ఏటీఎఫ్‌లో ఒక భారత అధికారికి ఇంతటి కీలక బాధ్యతలు దక్కడం ఇదే తొలిసారి. ఐఏఎస్ అధికారి వివేక్ అగర్వాల్ ప్రస్తుతం కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సెక్రటరీగా ఉన్నారు. అంతకుముందే, కేంద్ర ప్రభుత్వంతో పాటు పంజాబ్, మధ్యప్రదేశ్‌లో వివిధ స్థాయిల్లో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. మధ్యప్రదేశ్ కేడర్‌లో చీఫ్ సెక్రటరీ గ్రేడ్ అధికారిగా 2025లో పదోన్నతి సాధించారు. గతంలో ఆయన రెవెన్యూ శాఖ అడిషనల్ సెక్రటరీగా ఉన్నారు.,÷నాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ డైరెక్టర్‌గా కూడా సేవలందించారు. పరిపాలన, ఆర్థిక అంశాల నిర్వహణలో విశేష గుర్తింపు పొందారు. పంజాబ్ యూనివర్సిటీ నుంచి బీకామ్, ఎల్ఎల్‌బీ చేసిన ఆయన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీస్ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా నుంచి సీఎస్(ఇంటర్) కూడా చేశారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలకు సంబంధించి ప్రత్యేక కోర్సు కూడా చేశారు.

## హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి

### సైబరాబాద్ తరవాత రాజధాని నిర్మించే అవకాశం

### మీడియాతో సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి,జూన్20 :హైదరాబాద్ ప్లస్‌గా అమరావతిని నిర్మిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ, ఆధ్యాత్మిక నగరంగా అమరావతి నిర్మాణం చేస్తున్నామన్నారు. టెక్నాలజీని అనుసంధానించి ఓ అధునాతన రాజధానిని నిర్మిస్తున్నామని చెప్పారు. నాలెడ్జ్ హబ్‌గా ఈ నగరాన్ని తీర్చిదిద్దుతామన్నారు. గతేడాది విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని.. ఈ ఏడాది యోగా డేను అమరావతిలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఉండవల్లి గుహల వద్ద యోగాంధ్ర కార్యక్రమంపై జాతీయ మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రతి ఇంటికి యోగాను తీసుకెళ్లాలనేదే తమ లక్ష్యమని.. ఓ మిషన్ మోడ్‌లో యోగాను అందరికీ చేరువ చేస్తామన్నారు. సైబరాబాద్ నిర్మాణం తర్వాత అమరావతి రాజధాని నిర్మాణం చేసే అవకాశాన్ని భగవంతుడు తనకు ఇచ్చారని తెలిపారు. సైబరాబాద్, హైదరాబాద్.. తెలంగాణ రాష్ట్రానికి అత్యధిక ఆదాయం తెచ్చిపెడుతున్నాయని, అత్యంత నివాసయోగ్యమైన నగరంగా హైదరాబాద్ ఎదిగిందని చెప్పారు. యోగాతో బాబా రామ్‌దేవ్ ప్రపంచ వ్యాప్తంగా అందరికీ చేరువయ్యారన్నారు. యోగాను ఇంటింటికీ తీసుకెళ్లేలా బాబా రామ్‌దేవ్‌తో కలిసి ఏపీ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. యోగా ప్రపంచానికి భారత్ ఇచ్చిన ఓ అమూల్యమైన బహుమతని.. ఇలాంటి యోగాతోనే మానసిక ఒత్తిడి దూరం చేసుకుని ఏకాగ్రత సాధించగలమని వెల్లడించారు. టెక్నాలజీ ఒక్కటే సంపద తెచ్చిపెట్టదన్నారు. భారత్‌కు ఉన్న అత్యంత అమూల్యమైన శక్తి ఆధ్యాత్మికత, సంస్కృతి అని తెలిపారు. ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ యువత ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

## గత ప్రభుత్వాల సంకెళ్ల నుంచి బెంగాల్‌కు విముక్తి

### బెంగాల్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మోడీ వ్యాఖ్య

కోల్‌కతా,జూన్20 : గత ప్రభుత్వాల హయాంలో బందీగా ఉన్న బెంగాల్ సంకెళ్ల నుంచి విముక్తి పొందిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సీఎం సువేందు అధికారి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బెంగాల్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో రక్తపాతాన్ని, ప్రాణనష్టాన్ని చవిచూసినప్పటికీ బెంగాల్ తన అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కోల్పోలేదని ప్రధాని పేర్కొన్నారు. దేశ విభజన సమయంలో రాష్ట్రాన్ని భారత్ నుంచి విడదీయడానికి కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించినందుకు ప్రజలు కాంగ్రెస్‌కు, టీఎంసీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఒకే ఒక్క ఎన్నికల తీర్పు తెచ్చిన మార్పు రాష్ట్రవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. భారత్–బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి కంచె ఏర్పాటుకు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించలేదని ప్రధాని దుయ్యబట్టారు. ఓటుబ్యాంకు కోసం చొరబాటుదారులను రాష్ట్రంలోకి మమత అనుమతించారని ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారంలోకి వచ్చిన వెంటనే సరిహద్దుల్లో కంచె ఏర్పాటుకు భాజపా ప్రభుత్వం భూమిని కేటాయించిందన్నారు.

## నింబాల్కర్ హత్య కేసులో కీలక పరిణామం

ముంబై,జూన్20 : రెండు దశాబ్దాలుగా మహారాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా ఉన్న పావన్‌రాజే నింబాల్కర్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముంబైలోని ప్రత్యేక సీబీఐ కోర్టు ఈ కేసులో మహారాష్ట్ర మాజీ హోంమంత్రి, పద్మసింహ్ పాటిల్‌తో పాటు మొత్తం తొమ్మిది మందిని నిర్దోషులుగా ప్రకటించింది. దాదాపు 20 సంవత్సరాల పాటు సాగిన ఈ కేసులో 128 మంది సాక్షులను విచారించిన అనంతరం కోర్టు ఈ తీర్పు వెలువరించింది. 2006 జూన్ 3న కాంగ్రెస్ నేత పావన్‌రాజే నింబాల్కర్ తన డ్రైవర్ సమద్ అబ్దుల్ వాహిద్ కాజీతో కలిసి ప్రయాణిస్తుండగా నవీ ముంబైలోని కలంబోలి ప్రాంతంలో దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నింబాల్కర్, ఆయన డ్రైవర్ మరణించారు. ఈ హత్యలకు రాజకీయ శత్రుత్వమే కారణమని దర్యాప్తు సంస్థలు అప్పట్లో వెల్లడించాయి. నింబాల్కర్‌ను రాజకీయంగా తొలగించేందుకు పద్మసింహ్ పాటిల్ కుట్ర పన్నారని, దానికి పలువురు సహకరించారని సీబీఐ పేర్కొంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ కేసులో తీర్పు వచ్చింది.. నిందితులపై అభియోగాలు నిరూపించేందుకు తగిన ఆధారాలు లేవని ప్రత్యేక సీబీఐ కోర్టు పేర్కొంది.

## కక్షసాధింపు కోసం ఆర్టీఐ దుర్వినియోగం

### మదనపల్లి డిగ్రీకాలేజీ వ్యవహారంలో ఫిర్యాదు కొట్టివేత

### పదేపదే కావాలనే ఆర్టీఐ దరఖాస్తు చేసినట్లు కమిషన్ గుర్తింపు

అమరావతి,జూన్20 : సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ చట్టాన్ని వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికి లేదా ప్రభుత్వ అధికారులను వేధించడానికి వినియోగిస్తే సహించబోమని తేల్చి చెప్పింది. పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు తీసుకొచ్చిన దీన్ని దుర్వినియోగం చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు సంబంధించిన కేసులో ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఫిర్యాదుదారుడు పదేపదే ఆర్టీఐ దరఖాస్తులు దాఖలు చేసి పలువురిని ఇబ్బందులకు గురి చేయడంపై ఆగ్రహించింది. ఈ మేరకు ఫిర్యాదుదారుడి రెండో అప్పీల్‌ను కమిషన్ కొట్టివేసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఫిర్యాదుదారుడు పదేపదే ఆర్టీఐ దాఖలు చేసినట్లు విచారణలో వెల్లడైందని కమిషన్ తెలిపింది. ఇప్పటికే అతను కోరిన సమాచారాన్ని కళాశాల అధికారులు అందించినప్పటికీ, అదే అంశాలపై మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగంపై అనవసర భారం మోపినట్లు కమిషన్ గుర్తించింది. ఈ సందర్భంగా కళాశాల అధికారులు అవసరమైన సమాచారాన్ని పూర్తిగా అందించారని, కమిషన్ గతంలో ఇచ్చిన ఆదేశాలను సక్రమంగా అమలు చేశారని నిర్ధారించింది. విచారణలో భాగంగా ఫిర్యాదుదారుడు 800కు పైగా పేజీల సమాచారాన్ని ఉచితంగా పొందిన విషయాన్ని కమిషన్ ప్రస్తావించింది. అయినప్పటికీ అదే సమాచారాన్ని పునరావృతంగా కోరుతూ అధికారులను ఇబ్బందులకు గురిచేసినట్లు పేర్కొంది. ముఖ్యంగా మహిళా కళాశాల సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని వ్యవహరించడం ఆందోళనకరమని వ్యాఖ్యానించింది. మహిళా సిబ్బందితో అనుచితంగా ప్రవర్తించిన ఘటనలకు సంబంధించి ఫిర్యాదుదారుడిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు విచారణలో వెల్లడైందని తెలిపింది. సంబంధిత కేసుల్లో కోర్టు శిక్ష కూడా విధించినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా ఆధారాలు లేని ఆరోపణలను కమిషన్ తోసిపుచ్చింది. ఆర్టీఐ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు తేలడంతో ఫిర్యాదుదారుడిపై బ్లాక్‌లిస్ట్ చర్యలు తీసుకుంటూ, భవిష్యత్తులో అతడి నుంచి వచ్చే ఆర్టీఐ దరఖాస్తులను స్వీకరించరాదని కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు తీర్పులనూ కమిషన్ ప్రస్తావించింది.కేసుపై పూర్తి విచారణ అనంతరం ఫిర్యాదుదారుడి రెండో అప్పీల్‌ను కొట్టివేస్తూ విచారణను ముగించినట్లు కమిషన్ వెల్లడించింది.

## అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్

### రైతులకు నరకం చూపిస్తున్న రేవంత్ ప్రభుత్వం

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శలు

హైదరాబాద్,జూన్20 : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలను నానాయాతన పెడుతూ రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేస్తుందని విమర్శించారు. హైదరాబాద్ చింతల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేపీ వివేకానంద మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది పేరుకే ప్రజాపాలన.. వాస్తవానికి ప్రజలను హింసించే పాలనగా సాగుతుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు.పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చారని కేపీ వివేకానంద తెలిపారు. రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకున్నారని కొనియాడారు. సకాలంలో విత్తనాలు, యూరియా అందించడమే కాకుండా, సమయానికి 'రైతు బంధు' డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లో వేసి, పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేసి అన్నదాతకు బంగారు బాట వేశారని పేర్కొన్నారు. కానీ నేడు రేవంత్ రెడ్డి రాక్షస పరిపాలనలో రైతులంతా హింసను అనుభవిస్తున్నారని, రైతులకు నరకం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి విత్తనాలు లేవు, యూరియా కోసం రైతులు రోడ్లపై పడిగాపులు కాస్తూ యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పేరు మార్చి రైతు భరోసా అని పెట్టారని.. కానీ అది భరోసా కాదు.. రైతు మోసం అని అన్నారు. రైతు భరోసా కింద ఒక్క రైతుకు కూడా డబ్బులు ఇవ్వలేదని విమర్శించారు. సంపూర్ణ రుణమాఫీ చేస్తానని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కేపీ వివేకానంద మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బోరంపేట పీఏసీఎస్ పరిధిలో 632 మంది రైతులకు కేవలం 13 మందికే రుణమాఫీ అయ్యిందని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి గజదొంగలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనకపోతే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయదా అని పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ప్రశ్నించారని గుర్తుచేశారు. కేంద్రం వడ్లు కొనుగోలు చేయకపోతే కిషన్ రెడ్డి ఇంటి ముందు వడ్లు పోస్తానని శపథం చేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు మోదీకి సరెండర్ అయిపోయాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి చేతగానితనాన్ని, డొల్లతనాన్ని, అసమర్థను ఆయన ప్రకటనలే బయటపెడుతున్నాయని అన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో రైలు విస్తరణ, ఫోర్త్ సిటీ, కాళేశ్వరం రిపేర్లు ఇలా ప్రతిదాంట్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై దుమ్మెత్తిపోస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. ఈ చేతగాని ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగురడం, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రైతాంగానికి చేసిన మోసానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైతు బీమా ప్రీమియం చెల్లించాలని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలను రైతుల ఖాతాలో జమ చేయాలలన్నారు. లేదంటే అసెంబ్లీ వేదికగానే కాకుండా, రోడ్లపైకి వచ్చి ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి సర్కార్ మెడలు వంచైనా రైతుల హక్కులను సాధించుకుంటామని స్పష్టం చేశారు.

## నగరంలో పలుచోట్ల భారీ వర్షం

### జలమయమైన లోతట్టు ప్రాంతాలు

హైదరాబాద్,జూన్20 : భాగ్యనగరంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడుతుండటంతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగిపోగా, ప్రధాన రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ పంజాగుట్ట, బేగంపేట్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, టోలిచౌకి వంటి పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. జీహెచ్ఎంసీ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగా భాగ్యనగరంలో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. ఐటీ కారిడార్ పరిధిలోని మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ రోడ్లతో పాటు పంజాగుట్ట, అసెంబ్లీ పరిసర ప్రాంతాలు, సికింద్రాబాద్ పరిధిలో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ద్విచక్ర వాహనదారులు వర్షంలో తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్‌లోనే చిక్కుకు పోయారు. పరిస్థితిని సమీక్షించిన నగర పాలక సంస్థ, ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. త్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించడానికి మెట్రో రైలు సేవలను వినియోగించుకోవాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ మాన్‌సూన్ ఎమ్జ్గ÷న్సీ టీమ్స్ రోడ్లపై నిలిచిన నీటిని తొలగించేందుకు నిరంతరం శ్రమిస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## ఫిక్సడు డోసం కాంబో ఔషధాలతో ముప్పు

### 16 ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలపై కేంద్రం నిషేధం

న్యూఢిల్లీ,జూన్20 : వైద్యపరంగా సరైన ఆధారాలు లేవని, చికిత్సలో ప్రత్యేక ప్రయోజనం లేదని నిపుణుల కమిటీ నిర్ధారించిన 16 ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాల తయారీ, అమ్మకం, పంపిణీపై కేంద్రం నిషేధం విధించింది. ఔషధాలు, సౌందర్య సాధనాల చట్టం కింద, ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం ఈ మందుల తయారీ, అమ్మకం, పంపిణీని తక్షణమే నిషేధించింది. రెండు లేదా అంతకంటే ఎక్కువ ఔషధ పదార్థాలను ఒకే మాత్ర లేదా సిరప్ రూపంలో కలిపి తయారు చేయడాన్ని ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ అంటారు. అయితే కొన్ని కాంబినేషన్లు రోగులకు అదనపు ప్రయోజనం కలిగించకపోగా, ఆరోగ్య సమస్యలు సృష్టించే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించింది. కమిటీ సిఫార్సుల ఆధారంగా, 16 కాంబినేషన్లు అహేతుకమైనవని, వాటిని కొనసాగించడం ప్రయోజనకరం కాదని ప్రభుత్వం నిర్ధారించింది. నిషేధిత జాబితాలో యాంటీబయాటిక్స్, నొప్పి నివారణ, కడుపు తిమ్మిర్లకు ఉపయోగించే మందులు, కలబంద ఆధారిత చర్మ సంబంధిత ఉత్పత్తులు ఉన్నాయి. అమోక్సిసిలిన్, సెరాటియోపెప్టిడేస్, లాక్టోబాసిల్లస్ స్పోరోజెనెస్, సెఫ్యూరాక్సిమ్, సెఫాడ్రాక్సిల్ , ప్రోబెనెసిడ్, డైసైక్లోమైన్ పారాసెటమాల్ క్లిడినియం బ్రోమైడ్ ?క్లోర్డియాజెపాక్సైడ్‌తో పాటు అనేక కలబంద ఆధారిత చర్మ సంబంధిత ఉత్పత్తులు ఉన్నాయి. సురక్షితమైన, ప్రభావవంతమైన, శాస్త్రీయంగా ధ్రువీకరించిన మందులు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడటమే తమ లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది.

## హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి

### మీడియా సమావేశంలో కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,జూన్20 : హైడ్రాపై దుష్ప్రచారం జరుగుతోందని.. పనిగట్టుకుని తమను కొందరు బద్నాం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ఉండాలని, కాని దుష్ప్రచారంతో అడ్డుకోరాదని తెలిపారు. దోపిడీకి గురికాకుండా ఉండాలని ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని తెలిపారు. హైడ్రా ద్వారా లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడామని వివరించారు. శనివారం హైదరాబాద్ వేదికగా రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని తెలిపారు. చట్టం అందరికీ ఒకటేనని... హైడ్రా ఎవరికీ పక్షపాతంగా వ్యవహరించదని స్పష్టం చేశారు. హైడ్రా డిజాస్టర్ కోసం కాదని.. ఆస్తుల పరిరక్షణ కోసమేనని తేల్చిచెప్పారు. సోషల్ మీడియాలో తమపై అసత్యాలు చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో రాష్ట్ర సర్కార్ హైడ్రాకి ఫ్రీడం ఇచ్చిందని రంగనాథ్ వెల్లడించారు. పార్టీలకు అతీతంగా తాము పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో ఫాతిమా కాలేజీ లాగా చాలా స్కూల్స్, కాలేజీలు ఉన్నాయని ప్రస్తావించారు. హైడ్రాకి ఎంఐఎం, కాంగ్రెస్ అందరూ ఒకటేనని తేల్చిచెప్పారు. హైడ్రా ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదన్నారు. హైడ్రా రాత్రికి రాత్రి నిర్మాణాలను కూలగొడుతుందనేది తప్పుడు ప్రచారమని తెలిపారు. గుడిసెలు వేసిన చోట మీడియాని తీసుకెళ్లి చూపించామని... అప్పుడు ఉన్నదాని కంటే వంద గుడిసెలు ఎక్కువగా పెరిగాయని.. దాని వెనకాల కొన్ని శక్తులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గుడిసెలు వేసిన చోట జెన్యూన్‌గా ఉన్నాయా? లేదా? పరిశీలించి... డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైడ్రా రాకపోతే... ఇప్పుడు ఉన్నవి కూడా కనపడకుండా పోయేవని రంగనాథ్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన భాగ్యనగరంలో కురిసిన వర్షానికి సిటీ అతలాకుతలం అయిందని అన్నారు. లక్షమందికి మంచి చేయాలంటే కొందరికి చెడు జరుగుతుందని తెలిపారు. హైడ్రా తప్పు ఉంటే తప్పకుండా క్షమాపణ అడుగుతామని చెప్పారు. హైడ్రా చాలా నేర్చుకుందని, చాలా పనులు పూర్తి చేసిందని... తప్పులు జరిగితే.. సరి చేసుకుంటూ ముందుకెళ్తుందని వివరించారు. హైడ్రా సెటిల్‌మెంట్లకు అడ్డాగా కాకుండా.. రాజకీయాలకు అతీతంగా ముందుకు పోతుందని స్పష్టం చేశారు. ప్రజలకు నమ్మకం, విశ్వాసం కలిగేంచే విధంగా హైడ్రా పని చేస్తోందని రంగనాథ్ పేర్కొన్నారు.

## ఓకట్లపాములతో చెలగాటం ప్రాణం కోల్పోయిన యువకుడు

హైదరాబాద్,జూన్20 : పాముతో చెలగాటం ఓ వ్యక్తి ప్రాణం తీసింది. స్నేహితులను భయపెట్టాలని ఆ వ్యక్తి చేసిన పిచ్చి పని అతని ప్రాణాలను బలితీసుకుంది. ఫామ్‌హౌస్‌లో కనిపించిన కట్లపాము పిల్లను చేతిలో తీసుకుని పరచకాలు ఆడటంతో.. అది కాటువేసింది. దీంతో అతను ప్రాణాలు కోల్పోయాడు. హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌కు చెందిన నవాబ్ జయ్యద్ ఖుమైద్ మొహిద్దీన్ (30) ఒక వ్యాపారవేత్త. తన స్నేహితులతో కలిసి ఇటీవల మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. వారితో సరదాగా గడుపుతున్న సమయంలో అక్కడకు ఒక కట్లపాము పిల్ల వచ్చింది. దాన్ని చూడగానే నవాబ్ దాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు. ఆ పాముతో తన స్నేహితును భయపెట్టాలని అనుకున్నాడు. ఆ కట్ల పాముతో ఆటలు ఆడుతూ స్నేహితులను భయపెట్టబోయాడు. కానీ ఇంతలో కుడి చేతి బొటనవేలుపై కాటేసింది. చిన్న పాము కదా.. పెద్దగా ప్రమాదం ఉండదని వాబ్ లైట్ తీసుకున్నాడు. స్నేహితుల ముందు నవ్వుకుంటూ.. తనకు ఎలాంటి ఇబ్బంది లేదని, చికిత్స అవసరం లేదని స్నేహితులతో చెప్పుకొచ్చాడు. కానీ చిన్నదైనా, పెద్దదైనా కట్లపాము విషం అత్యంత ప్రమాదకరమేని అతను తెలుసుకోలేకపోయాడు. ఇంకేముంది.. కొద్దిసేపట్లోనే కట్ల పాము విషం నవాబ్ శరీరంపై ప్రభావం చూపడం మొదలుపెట్టింది. ముందుగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. క్రమంగా ఆరోగ్యం కూడా క్షీణించింది. దీంతో ఆందోళన చెందిన స్నేహితులు నవాబ్‌ను వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే విషం శరీరం మొత్తం పాకడంతో నవాబ్ కన్నుమూశాడు. కాగా, దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

## చిట్టీల వ్యాపారం చేస్తున్న టీచర్ సస్పెన్షన్

హన్మకొండ,జూన్20 : చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్న గవర్నమెంట్ టీచర్‌పై వేటుపడింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి జడ్పీ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కలువల ఎల్లయ్యను సస్పెండ్ చేశారు. ఈ మేరకు డీఈవో గిరిరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు చిట్టీల వ్యాపారం నిర్వహిస్తూ, మోసాలకు పాల్పడుతున్నాడని ఇటీవల కలువల ఎల్లయ్యపై ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఆరోపణలపై విచారణ కోసం కలెక్టర్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ జరిపిన ప్రాథమిక విచారణలో నేరం రుజువు కావడంతో డీఈవో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## బాల్య వివాహాలు లేని తెలంగాణ కోసం కృషి

### బాలలహక్కుల పరిరక్షణ కమిటీ కృషి చేయాలి

### సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క సూచన

హైదరాబాద్,జూన్20 : తెలంగాణను బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మంత్రి సీతక్క సూచించారు. అలాగే పిల్లల రక్షణ చర్యలను మరింత బలోపేతం చేయడం, పిల్లలపై జరుగుతున్న దుర్వినియోగం మరియు పోక్సో కేసులను తగ్గించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య మరియు సక్షమ్ అంగన్‌వాడీ కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ అధ్యక్షురాలు సీతా దయాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలు మరియు పిల్లల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి మంత్రి వివరించారు. బాల్య వివాహాలు ఇంకా కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్నందున వాటిని నివారించాలన్నారు. శాఖలోని ప్రతి అధికారి మరియు సిబ్బంది వాటి నివారణకు కృషి చేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్ సమావేశంలో పాల్గొని, మహిళలు మరియు పిల్లల సంక్షేమానికి సంబంధించిన విధానాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు తమ అత్యుత్తమ సామర్థ్యంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకురాలు ఎన్. మోతి జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారులు , జిల్లా బాలల పరిరక్షణ అధికారులు, అలాగే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ సభ్యులు మర్రిపల్లి చందన, బండి అపర్ణ గారు, కంచర్ల వందన గౌడ్ గారు, ప్రేమలత అగర్వాల్, గోగుల సరిత బుర్కా వచన్ కుమార్ పాల్గొన్నారు.

# కొన్ని కండీషన్స్ ఎంతో కోల్పోయా : మృనాల్‌ఠాగూర్



మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుని ఇండస్ట్రీలోనే సెన్సేషన్ అయ్యింది. అయితే కెరీర్ తొలినాళ్లల్లో తన తల్లిదండ్రులు పెట్టిన కండిషన్ వల్ల ఎన్నో సినిమా ఆఫర్స్ కోల్పోయానని తెలిపింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా? హీరోయిన్ మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2022లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. కాలేజీ రోజుల్లోనే మరాఠీ సీరియల్లో నటించింది మృణాల్. ఆ తర్వాత హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఆ తర్వాత హలో నందన్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. రాహుల్ జాదవ్ దర్శకత్వం వహించిన మరాఠీ భాషా చిత్రంలో ఆమె కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో ఆఫర్స్ కోల్పోయిందట. గతంలో ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను ఎన్నో హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. కెరీర్ తొలినాళ్లల్లో తాను రొమాంటిక్ సీన్లలో నటించనని తన తల్లిదండ్రులు షరతు పెట్టారని.. దీంతో తాను చాలా హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. నటి కావాలనే తన కల చెదిరిపోతుందనే భయంతో ఆమె తన తల్లిదండ్రులతో మాట్లాడి.. రొమాంటిక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం మృణాల్ పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హెూనా హై, సర్దార్ సన్ 2, తుమ్ హై తో , డకోయిట్: ఎ లవ్ స్టోరీ వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె 'డగోయిట్: ఎ లవ్ స్టోరీ' చిత్రంలో యాక్షన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదట్లో ఈ సినిమాలో నటి శ్రుతి హాసన్ నటించాల్సి ఉంది. కానీ కొన్ని సమస్యల కారణంగా ఆమె ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకుంది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను నూతన దర్శకుడు షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.




# హీరోయిన్ సంధ్య ఇలా మారిపోయిందా..?

వాలెంటైన్స్ డే.. ఈ సందర్భంగా థియేటర్లలో ఒకప్పటి ప్రేమకథలు చిత్రాలు మరోసారి సందడి చేస్తున్నాయి. అలాగే సినీప్రియుల మదిలో నిలిచిన అద్భుతమైన లవ్ స్టోరీ చిత్రాల్లో ప్రేమిస్తే ఒకటి. 2004లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం. నిజ జీవితం ఆధారంగా తెరకెక్కించిన ఈ ప్రేమకథ అప్పట్లో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా కథ ప్రతి ఒక్కరిని హత్తుకుంది. అలాగే ఈ చిత్రంలోని సాంగ్స్ ఇప్పటికీ ఎక్కడో ఒకచోట వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఈ సినిమా లవ్ ఫెయిల్యూర్ కుర్రాళ్లకు ఎక్కువగా కనెక్ట్ అయ్యింది. ఈ చిత్రంలో కోలీవుడ్ హీరో భరత్, సంధ్య హీరోహీరోయిన్లుగా నటించి మెప్పించారు. వీరిద్దరి యాక్టింగ్ ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టించింది. ఇక ఈ సినిమాతోనే వెండితెరకు కథానాయికగా పరిచయమయ్యింది సంధ్య. మొదటి సినిమాతోనే తెలుగులో ఆమెకు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ తర్వాత సౌత్ ఇండస్ట్రీలో ఆమెకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రేమిస్తే సినిమాతో వచ్చిన స్టార్ డమ్ ఆ తర్వాత కాపాడుకోలేకపోయింది సంధ్య. హీరోయిన్ గానే కాకుండా సహాయ నటిగా కనిపించింది. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో కీలకపాత్రలు పోషించింది. పవ్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన అన్నవరం సినిమాలో పవన్ చెల్లిగా కనిపించింది. అందం, అభినయంతో వెండితెరపై సందడి చేసిన సంధ్యకు అనుకున్నంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకే ఆమె సినిమాలకు దూరమయ్యింది. 2015లో చెన్నైకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అర్జున్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరిద్దరి వివాహం గురువాయూర్ ఆలయంలో జరిగింది. వీరికి ఒక పాప జన్మించింది. ప్రస్తుతం సంధ్య తన ఫ్యామిలీ తో లైఫ్ ఎంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం సంధ్య లేటేస్ట్ ఫోటోస్ నెట్టింట వైరలవుతుండగా.. అందులో సంధ్య లుక్ చూసి ఆశ్యర్యపోతున్నారు నెటిజన్స్.





# సోషియో ఫాంటసీగా నాగబంధం

ట్రైలర్‌ను విడుదల చేసిన చిత్ర బృందం యువ నటుడు విరాట్ కర్ణ, గ్లామరస్ బ్యూటీ నభా నటేష్ జంటగా నటిస్తున్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం' ట్రైలర్‌ను చిత్ర బృందం ఘనంగా విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పిసిఎక్స్ థియేటర్‌లో యూనిట్ సభ్యుల సమక్షంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అభిషేక్ పిక్చర్స్, ఎన్ఐకే స్టూడియోస్ పతాకాలపై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు ఈ సినిమాతో దర్శకుడిగా మారారు. ట్రైలర్‌లో చూపించిన విజువల్ ఎఫెక్ట్స్ అన్నీ తెలుగు సాంకేతిక నిపుణులే రూపొందించడం విశేషం. పురాతన ఆలయాలు, గ్రాఫిక్స్ విజువల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మన పురాతన విష్ణు ఆలయాలు, వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలు, సనాతన ధర్మం మరియు చారిత్రక అంశాల నేపథ్యంలో మైథాలజీ అడ్వెంచర్ స్పెక్టకిల్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సినిమాలో విరాట్ కర్ణ శివ తరహా మాస్ లుక్‌లో కనిపించనుండగా, చాలా రోజుల తర్వాత నభా నటేష్ పవర్‌ఫుల్ పాత్రలో మెరవబోతోంది. ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు గ్రాండ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని, ప్రతి రూపాయి తెరపై స్పష్టంగా కనిపిస్తుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు. మన పురాతన ఆలయాలు, వాటి వెనుక ఉన్న చరిత్రను తర్వాత తరాలకు తెలియజేసేలా ఈ సినిమా ఉంటుందని హీరో విరాట్ కర్ణ చెప్పారు. 'నాగబంధం' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు మలయాళం, తమిళం, హిందీ భాషల్లో జూలై 03న ప్రేక్షకుల ముందుకు రానుంది.




## కాక్‌టెయిల్2 కుటుంబ కథా చిత్రం

షాహిద్ కపూర్ హీరోగా రష్మిక, కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కాక్‌టెయిల్ 2' . ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీ తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ నేపథ్యంలో దీని సెన్సార్ సర్టిఫికెట్‌పై షాహిద్ కపూర్ మాట్లాడారు. ఇది కుటుంబకథా చిత్రమని దీనికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో అర్థం కాలేదని అన్నారు. సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించిన ఆయన దీని గురించి మాట్లాడారు. 'ఈ సినిమాలో అభ్యంతరకరమైన, అసభ్య సన్నివేశాలు ఏవీ లేవు. సినిమా మొత్తంలో అలాంటిది ఒక్క సీన్ కూడా ఉండదు. అలాంటి చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆలోచిస్తూనే ఉన్నాను. ఎంత ప్రయత్నం చేసినా నాకు అర్థం కావట్లేదు. ఇది ముగ్గురు వ్యక్తుల మధ్య జరిగే కథ. కుటుంబ సభ్యులందరితో కలిసి చూసే చిత్రం అని స్పష్టం చేశారు. ప్రేక్షకులు ఈ సినిమా చూసి థియేటర్ నుంచి నవ్వుతూ బయటకు వస్తారని ఆయన అన్నారు. హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా లెస్బియన్ లవ్‌స్టోరీ అంటూ జరిగిన ప్రచారాన్ని కూడా కృతిసనన్ తాజాగా ఖండించారు. ఈ చిత్రం ముగ్గురు ప్రధాన పాత్రల చుట్టూ తిరిగే ఓ ఎమోషనల్ డ్రామా అని చెప్పారు.





# మాఇంటి బంగారం ఓపెనింగ్ కలెక్షన్స్ అదుర్స్

సమంత ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'మా ఇంటి బంగారం' థియేటర్లలో సాలిడ్ ఓపెనింగ్ సాధించింది. ట్రేడ్ వర్గాల ప్రకారం ఈ చిత్రం తొలిరోజు భారతదేశంలో రూ.5.35 కోట్ల నెట్ వసూళ్లను రాబట్టినట్లు తెలుస్తుంది. దీంతో ఇండియా గ్రాస్ కలెక్షన్ సుమారు రూ.6.20 కోట్లుగా నమోదుకాగా. దేశవ్యాప్తంగా 2,658 షోలలో ఈ సినిమా ప్రదర్శితమైంది. ఓవర్సీస్ మార్కెట్ నుంచి మరో రూ.4.50 కోట్ల గ్రాస్ రావడంతో తొలిరోజు వరల్డ్‌వైడ్ గ్రాస్ కలెక్షన్ రూ.10.70 కోట్లకు చేరింది. రిజియన్ వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపి రూ.4.75 కోట్ల గ్రాస్‌తో టాప్‌లో నిలిచాయి. కర్ణాటకలో రూ.90 లక్షలు, తమిళనాడులో రూ.38 లక్షల గ్రాస్ వసూళ్లు నమోదయ్యాయి. తెలుగు 2ఆ వెర్షన్‌కు ఆక్యుపెన్సీ రోజంతా పెరుగుతూ వచ్చింది. ఉదయం షోలకు 26.15 శాతం ఉన్న ఆక్యుపెన్సీ, రాత్రి షోలకు 51.38 శాతానికి చేరింది. ప్రీమియం తెలుగు ఇఖఎఖ ఫార్మాట్‌కు 96 శాతం ఓవరాల్ ఆక్యుపెన్సీ నమోదైంది. హైదరాబాద్‌లో దాదాపు హౌస్‌ఫుల్స్ పడగా, రాత్రి షోలకు 100 శాతం ఆక్యుపెన్సీ వచ్చింది. 'ఖుషి' 2023 తర్వాత సమంత తెలుగు సినిమాలో లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ఇదే కావడంతో ఈ సినిమాపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఆ అంచనాలను నిజం చేస్తూ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, మంజుష, శ్రీముఖి,శ్రీలక్ష్మి కీలక పాత్రల్లో నటించారు.

# అభిమానితో కలసి పుష్ప రీక్రియేట్ చేసిన అల్లు అర్జున్

లుకేమియాతో బాధపడుతున్న చిన్నారి శ్రద్ధ కోరికను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తీర్చారు. మేక్-ఎ-విష్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఆమెను కలిసిన అల్లు అర్జున్, 'పుష్ప' సినిమాలోని పాపులర్ మూమెంట్స్‌ను ఆమెతో కలిసి రీక్రియేట్ చేశారు. ఈ హృదయాన్ని హత్తుకునే వీడియోను అల్లు అర్జున్ టీమ్ షేర్ చేయగా, సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. వీడియోలో అల్లు అర్జున్ నవ్వుతూ హాయ్ శ్రద్ధా, ఎలా ఉన్నావ్? అని పలకరించారు. ఆ తర్వాత 'పుష్ప' సినిమాలోని ఐకానిక్ డైలాగ్ చెప్పమని ప్రోత్సహించారు. ఇద్దరూ కలిసి పుష్ప సిగ్నేచర్ బియర్డ్ స్ట్రోక్ చేయగా, అల్లు అర్జున్ చప్పట్లు కొడుతూ 'డ్యామ్ క్యూట్' అని మెచ్చుకున్నారు. చివరగా నువ్వు కోలుకున్న తర్వాత హైదరాబాద్‌కు రా అని చెప్పారు. ఏమవ్వాలనుకుంటున్నావ్ అని అడగగా, శ్రద్ధ డాక్టర్ అవ్వాలని ఉందని బదులిచ్చింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com